అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :28 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ గురువారం- 30 -అక్టోంబర్- 2025

## గాజాపై మళ్లీ బాంబుల వర్షం.. 104 మంది పాలస్తీనియన్ల మృతి

కాల్పుల విరమణ ఒప్పందాన్ని హమాస్ పదే పదే ఉల్లంఘిస్తోందన్న ఇజ్రాయెల్

హమాస్ కు బుద్ధి చెప్పేందుకే ప్రతి దాడులు చేస్తున్నామని వెల్లడి

ఇజ్రాయెల్ ఆరోపణలను ఖండించిన హమాస్

గాజాలో మరోసారి బాంబుల మోత మోగుతోంది.. ఇజ్రాయెల్ నుంచి బాంబుల వర్షం కురుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత కొన్ని రోజులుగా నెలకొన్న ప్రశాంతత తాజాగా చెదిరిపోయింది. అయితే ఇందుకు కారణం హమాస్ ఉగ్రవాదులేనని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఆరోపిస్తోంది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆదేశాలతో మళ్లీ దాడులు ప్రారంభించింది. తాము కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉన్నప్పటికీ హమాస్ మిగతా..2లో




## పాకిస్థాన్ వ్యోమగామిని గగనతలంలోకి తీసుకెళ్లనున్న చైనా

చైనాకు చెందిన మానవ సహిత అంతరిక్ష కేంద్రం కీలక ప్రకటన

పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్న చైనా

ఒకరిని పెలోడ్ స్పెషలిస్ట్‌గా స్వల్పకాలిక అంతరిక్ష ప్రయాణ మిషన్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని వెల్లడి

పాకిస్థాన్ వ్యోమగామిని అంతరిక్షంలోకి పంపేందుకు చైనా సన్నద్ధమవుతోంది. ఈ మేరకు చైనా మానవ సహిత అంతరిక్ష కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. తమ దేశ వ్యోమగాములతో కలిసి పాకిస్థాన్ వ్యోమగామిని అంతరిక్షంలోకి తీసుకు వెళ్ళనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొంది. పాకిస్థాన్ అంతరిక్ష కేంద్రం ఎంపిక చేసిన ఇద్దరు వ్యోమగాములు చైనా వ్యోమగాములతో కలిసి శిక్షణ తీసుకుంటారని మిగతా..2లో



## సంగం బ్యారేజీ దగ్గర భారీ బోటు తొలగింపు..

టీమ్ వర్క్‌పై మంత్రి లోకేష్ ప్రశంసలు..




- మొంథా తుపాన్ కారణంగా పెన్నా నదికి భారీగా వరద నీరు పొటెత్తింది.
- బ్యారేజీకి పెను ప్రమాదం తప్పింది. ఇక, ఈ సంఘటనపై మంత్రి నారా లోకేష్ స్పందించారు.

## తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశాం

## రూ.5,265 కోట్లు నష్టం: సీఎం చంద్రబాబు

- తుపాను వల్ల రాష్ట్రంలో సంభవించిన నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- తుపాను ప్రభావాన్ని ముందుగా అంచనా వేయడం వల్లే నష్టనివారణ తగ్గిందని వెల్లడి
- ఎక్కడ నీరు నిలిచినా డ్రోన్లు, సీసీటీవీల ద్వారా గుర్తించి తొలగించగలిగామని



అమరావతి : మొంథా తుపాను ప్రాథమిక నష్టం అంచనా దాదాపు రూ.5265 కోట్లు అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పూర్తి స్థాయి నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు. పటిష్ఠమైన సమాచార సాంకేతిక వ్యవస్థను 16 నెలల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. నీళ్లు ఎక్కడా నిల్వ లేకుండా డ్రైన్స్?లోకి పంపగలిగామని తెలిపారు. ఎక్కడ నీరు నిలిచినా డ్రోన్లు, సీసీటీవీల ద్వారా గుర్తించి తొలగించగలిగామని అన్నారు. ఒకప్పుడు చెట్టు కూలితే తొలగించేందుకు రోజుల తరబడి సమయం పట్టేదని కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా గంటల వ్యవధిలోనే సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు.

తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టం ద్వారా కాటమనేని భాస్కర్ బృందం కనబర్చిన పనితీరు అభినందనీయమని కొనియాడారు. మొత్తం సిబ్బంది అద్భుత పనితీరు కనబరిచారని ప్రశంసించారు. తుపాను నష్ట తీవ్రత తగ్గించే అంశంపై మంత్రులు క్షేత్ర స్థాయిలో, ఆర్టీజీఎస్ నుంచి మంత్రులు లోకేష్, అనిత ఎప్పటికప్పుడు పర్యవేక్షించారని వివరించారు. ఇప్పటికీ 35 మండలాల్లో వర్షం పడలేదని 37 కరవు మండలాలు నమోదయ్యాయని మిగతా..2లో

## ముందస్తు చర్యలతో నష్టం తగ్గింది

ప్రజలకు అలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని..

పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ వెల్లడించారు.

ప్రతి జిల్లా కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేశారని కొనియాడారు.



కృష్ణా జిల్లా, అక్టోబర్ 30: జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన కొనసాగుతోంది. పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ముందస్తుగా తీసుకున్న చర్యలతో నష్ట నివారణ కొంత వరకు తగ్గించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని.. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని కొనియాడారు. మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బ తిన్నాయని

## ట్రంప్ వ్యాఖ్యలను ఖండించే ధైర్యం మోదీకి లేదు

### అదానీ, అంబానీ, ప్రధానిదే భారత్

- నలంద ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ- ప్రధాని మోదీపై విమర్శల వర్షం
- ప్రధాని మోదీకి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు.



ఢిల్లీ : భారత్-పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించే ధైర్యం ప్రధాని మోదీకి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. నీతీశ్ కుమార్ పాలనలో బిహార్ పేపర్ లీకేజీలు, పేలవమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. మిగతా..2లో

## వయనాడ్ టూరిజం ప్రమోషన్..

### కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై బీజేపీ విమర్శలు



- కేరళలోని వయనాడ్ పర్యటనపై కర్ణాటక టూరిజం శాఖ పోస్ట్
- ప్రియాంక గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం వయనాడ్
- సీఎం కుర్చీ కాపాడుకునేందుకే ఈ ప్రచారమని సిద్ధరామయ్యపై బీజేపీ విమర్శలు

కర్ణాటక రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పొరుగు రాష్ట్రమైన కేరళలోని వయనాడ్‌ను ప్రమోట్ చేస్తూ పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు తీవ్ర రాజకీయ వివాదానికి దారితీసింది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వయనాడ్ నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న మిగతా..2లో

## చైనాకు ఆ టారిఫ్ నుంచి ఊరట

### జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన

- దక్షిణ కొరియా వేదికగా సమావేశమైన ట్రంప్, జిన్‌పింగ్
- ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20 శాతం సుంకాలను 10 శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ వెల్లడి
- జిన్‌పింగ్‌కు పదికి 12 మార్కులంటూ ప్రశంస




ఢిల్లీ : చైనా అధినేత జీ జిన్‌పింగ్‌తో సమావేశం అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌ను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరుదేశాల అధినేతలు దక్షిణ కొరియా వేదికగా సమావేశమయ్యారు. దాదాపు రెండు గంటల పాటు అంతర్గతంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం ట్రంప్ మాట్లాడుతూ, జీ జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతంగా జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయని అన్నారు. ఫెంటనిల్ తయారీలో ఉపయోగించే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ తీవ్రంగా శ్రమిస్తారని విశ్వసిస్తున్నానని అన్నారు. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20 శాతం సుంకాలను 10 శాతానికి తగ్గిస్తున్నట్లు వెల్లడించారు.

## జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి




- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ట్విట్టర్ దాడి
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు
- ఉపఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆపదమొక్కులు మొక్కుతోందని విమర్శ

## వరంగల్‌ను ముంచెత్తిన తుపాను..

## సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

### మొంథా తుపాను వరంగల్ జిల్లాను ముంచెత్తింది.

- హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.
- ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.
- వరంగల్ నగరాన్ని మొంథా తుపాను అతలాకుతలం చేసింది.




హైదరాబాద్, అక్టోబర్ 30: మొంథా తుపాను వరంగల్ జిల్లాను ముంచెత్తింది. భారీ వరదలకు అనేక ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో జిల్లాలో వరదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరంగల్?లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని సీఎం ఆదేశించారు. వెంటనే అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్?డీఆర్?ఎఫ్? సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్?, డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు.

## కేంద్ర సహకారంతో రైతులను ఆదుకుంటాం




- హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని..
- పూర్తిగా జలమయం అయిందని మంత్రి పొన్నం తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు.
- వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు.

మొదటి పేజి తరువాయి

## చైనాకు ఆ టారిఫ్ నుంచి ఊరట:
## జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన

అదే సమయంలో అమెరికా సోయాబిన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైనట్లు అమెరికా అధ్యక్షుడు తెలిపారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని అన్నారు. ఏడాది పాటు ఎగుమతి చేసేలా ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్ గొప్ప నేత అని, ఆయనకు పదికి 12 మార్కులు ఇస్తానని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం అంశంలో అమెరికాతో కలిసి పని చేసేందుకు చైనా అంగీకరించిందని అన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్యటిస్తానని ట్రంప్ తెలిపారు. ఆ తర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా వస్తారని అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారానే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన వరుస ట్వీట్లు చేశారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కకుండా చిత్తుగా ఓడించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాంటి ఓటమి రుచి చూస్తేనే అధికార పార్టీకి భయం పట్టుకుంటుందని, అప్పుడే పెండింగ్‌లో ఉన్న హామీల అమలుపై దృష్టి పెడుతుందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయి వాస్తవాలు అర్థమవుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 'ఆపదమొక్కులు' మొక్కుతోందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ పరువు కాపాడుకోవడం కోసమే రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే సినీ కార్మికులకు కొత్త వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోనుండడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేనంత హడావుడిగా హైదరాబాద్ వీధుల్లో తిరగడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ కాంగ్రెస్ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని కేటీఆర్ తెలిపారు. ఈ ఉపఎన్నికలో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబితేనే, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## గాజాపై మళ్లీ బాంబుల వర్షం..
## 104 మంది పాలస్తీనియన్ల మృతి

పదే పదే ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో ప్రతీకార దాడులు చేయక తప్పడం లేదని వివరణ ఇచ్చింది. తాజాగా బుధవారం ఇజ్రాయెల్ సైన్యం జరిపిన బాంబు దాడుల్లో గాజాలో 104 మంది మరణించినట్లు సమాచారం. దక్షిణ గాజాలో ఉన్న తమ బలగాలపై హమాస్ కాల్పులు జరిపినందుకే తాము మళ్ళీ యుద్ధం ప్రారంభించామని నెతన్యాహు తెలిపారు. తమ సైనికుడిని హమాస్ చంపేయడంతో టెర్రర్ గ్రూపులపై దాడులు చేస్తున్నామని చెప్పారు. మంగళవారం రాత్రి నుంచి ఇజ్రాయెల్ చేస్తున్న బాంబు దాడుల్లో ఇప్పటి వరకు 104 మంది పాలస్తీనా పౌరులు చనిపోగా మరో 250 మందికి గాయాలయ్యాయి. అయితే, నెతన్యాహు ఆరోపణలను హమాస్ ఖండించింది. తమవైపు నుంచి ఎలాంటి కాల్పులు జరగకున్నా స్కూళ్ళు, ఇళ్ళపై ఐడీఎఫ్ బాంబులు వేస్తోందని ఆరోపించింది.

## ముందస్తు చర్యలతో నష్టం తగ్గింది: డిప్యూటీ సీఎం పవన్

వెల్లడించారు. చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. డ్రైన్ల పూడికతీతల ద్వారా నీరు నిల్వ లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నేడు నష్టం చాలా వరకు తగ్గిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆక్వా రైతుల ఇబ్బందులు తన దృష్టి కి వచ్చాయని.. సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామన్నారు. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేసేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## కేంద్ర సహకారంతో రైతులను ఆదుకుంటాం

సిద్దిపేట, అక్టోబర్ 30: సిద్దిపేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు (గురువారం) పర్యటించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని.. పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు. ఇప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని.. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని.. ఇక్కడ పర్యటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని బాధ్యతగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని, భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## పాకిస్థాన్ వ్యోమగామిని గగనతలంలోకి తీసుకెళ్లనున్న చైనా
### చైనాకు చెందిన మానవ సహిత అంతరిక్ష కేంద్రం కీలక ప్రకటన

ప్రతినిధి జాంగ్ జింగ్బో తెలిపారు. వారిలో ఒకరిని పెలోడ్ స్పెషలిస్ట్‌గా స్వల్పకాలిక అంతరిక్ష ప్రయాణ మిషన్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఆ మిషన్ సమయంలో పాక్ వ్యోమగామి శాస్త్రీయ ప్రయోగాలతో పాటు సాంకేతిక ప్రదర్శనలకు సంబంధించి చైనా వ్యోమగాములకు సహాయం అందిస్తారని ఆయన వివరించారు. 2030 నాటికి చంద్రుడిపైకి తమ వ్యోమగామిని దింపేందుకు సిద్ధంగా ఉన్నామని జింగ్బో పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో అగ్రగామిగా ఉండాలనే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వ్యోమగాముల బృందాన్ని త్వరలో ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

## వరంగల్‌ను ముంచెత్తిన తుపాను..
## సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగు నీటితో పాటు?, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాగా.. రేపు (శుక్రవారం) వరంగల్ జిల్లాకు వెళ్లనున్న సీఎం... వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. కాగా.. వరంగల్ నగరాన్ని మొంథా తుపాను అతలాకుతలం చేసింది. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. అనేక ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. వరంగల్ నగరంలోని 30 ముంపు కాలనీలతో పాటు హనుమకొండలోని 15 ముంపు కాలనీవాసులను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు డిజాస్టర్ సిబ్బంది తరలించింది. హనుమకొండలో మూడు పునరావాస కేంద్రాలు, వరంగల్లో 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1200 మందిని సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారు. గ్రేటర్ పరిధిలో ఏడు ప్రత్యేక బృందాలను వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ ఏర్పాటు చేసింది. ఏడు బృందాల ద్వారా సహాయ చర్యలను సిబ్బంది చేపట్టింది. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు.

## మంత్రులు జూబ్లీహిల్స్‌లో..
## వరంగల్ నీళ్లలో: బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి

భారీ వర్షాలతో వరంగల్ నగరం నీట మునుగుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఊరేగడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంత్రుల జల్సాలకు హెలికాప్టర్లు వస్తాయి గానీ, ప్రజలు ఆపదలో ఉంటే రావా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. హనుమకొండలోని జులైవాడ, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డు తదితర జలమయమైన ప్రాంతాల్లో ఆయన గ్రేటర్ వరంగల్ అధికారులతో కలిసి పర్యటించి, వరద పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ... "మొంథా తుఫాన్ కారణంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రజల ఇళ్లలోకి నీరు చేరి నిత్యావసరాలు, టీవీలు, బీరువాల వంటి విలువైన వస్తువులు నాశనమయ్యాయి. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీళ్లలోనే గడపాల్సి రావడం దారుణం" అని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ తీవ్రతను ముందస్తుగా అంచనా వేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆయన ఆరోపించారు. సమ్మయ్య నగర్‌లో పశువులు, గేదెలు వరద ఉధృతికి కొట్టుకుపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఆస్తి నష్టంతో పాటు పశుపక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా ఉండే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని

## తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశాం
# రూ.5,265 కోట్లు నష్టం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

సీఎం వెల్లడించారు. నదుల అనుసంధానం జరిగితే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ తుపాను వల్ల ఎక్కువ నష్టం బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో ఉందని చెప్పారు. 120 పశువులు మృతి: వచ్చే విపత్తును ఆపలేం కానీ ప్రాణ నష్టం జరగకుండా ఎన్ని చర్యలు చేపట్టాలో అన్ని చేపట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు. తుపాను వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లిందని అన్నారు. అలానే దీని వల్ల వ్యవసాయరంగానికి, ఆర్అండ్‌బీకి భారీగా నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇంకా తుపాను వల్ల ఎవరూ చనిపోలేదని కానీ 120 పశువులు మృతి చెందాయని వెల్లడించారు. ఈ తుపాను వల్ల ఆర్అండ్‌బీకి ఎక్కువ నష్టం వాటిల్లిందని కానీ నీటిపారుదల శాఖకు సంబంధించి ఈసారి నష్టం తక్కువేనని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో డ్యామ్‌లు కొట్టుకుపోయాయని సీఎం విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టు గేట్లు పని చేయలేదని ఎక్కడా ఫిర్యాదు లేదని, మా అప్రమత్తత వల్ల నీటిపారుదల శాఖకు నష్టం తక్కువ వాటిల్లిందని అన్నారు.

శాఖల వారీగా నష్టం వివరాలు:



రాష్ట్రవ్యాప్తంగా రూ.5,265 కోట్లు నష్టం (ప్రాథమిక అంచనా)
వ్యవసాయరంగానికి రూ.829 కోట్లు
హార్టికల్చర్‌కు రూ.39 కోట్లు
మత్స్యరంగానికి రూ.1,270 కోట్ల
ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్లు
నీటిపారుదలశాఖకు రూ.207 కోట్లు

సిబ్బందిని కొనియాడిన సీఎం: రాష్ట్రవ్యాప్తంగా సిబ్బంది అందరూ నిబద్ధతతో పని చేశారని ఇది చాలా సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్నా కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారని కొనియాడారు. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు కానీ ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని సీఎం అన్నారు. మొంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేయడం వల్లే నష్టనివారణ తగ్గిందని, ఓ పద్ధతి ప్రకారం సాంకేతికతను సక్రమంగా వినియోగించామని తెలిపారు. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు కానీ ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగిన 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగిందని సీఎం చంద్రబాబు అన్నారు. ఫేక్ పోస్టులపై ఆగ్రహం: ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూస్తుంటే కొందరు ఫేక్ పోస్టులు పెడుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం కూడా వారికి ఇష్టం లేనట్టు ఉందని విమర్శించారు. శాటిలైట్ ఇమేజ్?ల ఆధారంగా పరిస్థితిని అంచనా వేశామన్నారు. గతంలో గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారని ప్రశంసించారు. వారందరికీ అభినందనలు తెలిపారు.

## ట్రంప్ వ్యాఖ్యలను ఖండించే ధైర్యం మోదీకి లేదు- అదానీ, అంబానీ, ప్రధానిదే భారత్

మొదటి పేజి తరువాయి



బిహార్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు భూమి లేదని అమిత్ షా అన్న వ్యాఖ్యలపై రాహుల్ మండిపడ్డారు. అదానీ లాంటి వ్యాపారవేత్తలకు రూపాయికే భూమి ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు చోరీ ద్వారానే ఎన్?డీఏ అధికారం చేపట్టిందని రాహుల్ మరోసారి ఆరోపించారు. రెండు భారత్?దేశాలు ఉన్నాయని, అందులో ఒకటి అదానీ, అంబానీ, మోదీలదే అని విమర్శించారు. మరొకటి తనది, ప్రజలదేని, ఏమి చేసినా ఉద్యోగాలు రావని పేర్కొన్నారు. గురువారం బిహార్‌లోని నలందలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ ప్రధాని మోదీపై ఈ మేరకు విరుచుకుపడ్డారు. 'ఒక హిందూస్థాన్ అదానీ, అంబానీ, ప్రధాని మోదీలది. రెండో హిందూస్థాన్ మీది (ప్రజలు). రెండో దాంట్లో ఏమి చేసినా మీకు (ప్రజలు) ఉద్యోగాలు రావు. ఎందుకంటే ప్రధాని మోదీ అదానీ, అంబానీల చేత చైనా వస్తువులను విక్రయించాలని చూస్తున్నారు. వాటిని దేశ పౌరులతో పాటు బిహారీలు కొనుగోలు చేసేలా చూస్తున్నారు. ప్రధాని మోదీ ఇక్కడకు (బిహార్) వచ్చి యువతకు ఒక్క మాట చెప్పారు. బీజేపీ మొబైల్ డేటా ఛార్జీలను తగ్గించిందని చెప్పారు. తద్వారా యువత ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో రీల్స్ చేసుకుంటున్నారని చెప్పారు. నేను బిహార్ యువతను ఒక్కటి అడుగుతున్నాను. రీల్స్, ఇన్‌స్టా చూడటం ద్వారా ఏమైనా ప్రయోజనం ఉందా? ఇన్‌స్టా చూస్తే మీ జేబులోకి డబ్బు చేరుతుందా? మీరు ఇన్‌స్టా, ఫేస్‌బుక్ చూస్తే అంబానీ జేబులోకి డబ్బు వెళుతుంది' అని రాహుల్ గాంధీ అన్నారు.

**'ఇందిరా గాంధీ అంత ధైర్యం మోదీకి లేదు'**

ప్రధాని మోదీని భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో పోల్చారు రాహుల్ గాంధీ. 1971 యుద్ధం సమయంలో ఇందిరా గాంధీ అమెరికా ముందు భయపడలేదని తలవంచలేదని, కానీ ప్రధాని మోదీకి ట్రంప్?ను ఎదిరించే సామర్థ్యం లేదని అన్నారు.' 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో భారత్?ను బెదిరించడానికి అమెరికా తన విమానాలను, నావికాదళాన్ని పంపింది. ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ, మీ నావికాదళానికి మేం భయపడం. మీరు చేయాల్సింది చేయండి. మేం చేయాల్సింది మేము చేస్తామని అన్నారు. ఇందిరా గాంధీ ఒక మహిళ. కానీ ఆమెకు ఒక పురుషుడి కంటే ఎక్కువ ధైర్యం ఉంది. నరేంద్ర మోదీ పిరికివారు. ఆయనకు అమెరికా అధ్యక్షుడిని ఎదిరించే సామర్థ్యం లేదు. నేను ఆయనను సవాలు చేస్తున్నా. నరేంద్ర మోదీకి ధైర్యం ఉంటే, బీహార్‌లో జరిగే ఏ సమావేశంలోనైనా , అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని అని చెప్పాలి. అలాగే ఆపరేషన్ సిందూర్‌ను ఆపలేదని కూడా చెప్పాలి. కానీ ఆయన అలా చేయలేరు. ట్రంప్ ఇప్పటికే 50 సార్లు మోదీని అవమానించారు. కానీ ట్రంప్ అబుద్ధం చెబుతున్నారని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్‌ను కలిసే ఛాన్స్ మోదీకి వచ్చింది. కానీ, ఆయన భయంతో ఆయనను కలవడం లేదు. ఆయన అజ్ఞాతంలో కూర్చున్నారు. ప్రధానికి అంత ధైర్యం లేదు' అని రాహుల్ గాంధీ విమర్శించారు.

# సంగం బ్యారేజీ దగ్గర భారీ బోటు తొలగింపు..

మొదటి పేజి తరువాయి

సంగం బ్యారేజీ దగ్గర లంగరు తెగిపోయిన 20 టన్నుల పడవను పక్కకు తీసుకురావటానికి 30 మంది ఎన్డీఆర్ఎఫ్, 30 మంది ఎస్డీఆర్ఎఫ్, 100 మంది దాకా పోలీసు, భద్రతా సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు టీమ్, ఫైర్, ఇరిగేషన్ అధికారులు అవిశ్రాంతంగా శ్రమించారు. వీరిపై మంత్రి నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. మొంథా తుఫాన్ కారణంగా పెన్నా నదికి భారీగా వరద నీరు పొటెత్తింది. ఈ నేపథ్యంలోనే సంగం బ్యారేజీ దగ్గర ఉన్న 30 టన్నుల భారీ బోటు లంగరు తెగిపోయింది. ఆ బోటు వేగంగా బ్యారేజీ గేట్ల వైపు వెళ్లసాగింది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు అప్రమత్తం అయ్యారు. పడవను విజయవంతంగా పక్కకు తీసుకువచ్చారు. దీంతో బ్యారేజీకి పెను ప్రమాదం తప్పింది. ఇక, ఈ సంఘటనపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. పడవను విజయవంతంగా పక్కకు



తీసుకువచ్చిన వారిపై ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'నెల్లూరు జిల్లా సంగం బ్యారేజీ వద్దకు లంగరు తెగిపోయిన 30 టన్నుల బరువున్న ఇసుక బోటు గేట్ల వరకూ వచ్చింది. బ్యారేజీ నీటి నిల్వకు తోడు మొంథా తుపాన్ వరద పోటెత్తింది. భారీ బోటు బ్యారేజీ గేట్లకు తగిలి ఉంటే భారీ డ్యామేజీ జరిగేది. సమాచారం అందుకున్న నెల్లూరు కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ పరిస్థితిని సమీక్షించి బోటు తొలగింపునకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, కృష్ణపట్నం పోర్టు గస్తీ బృందం, ఫైర్, ఇరిగేషన్ అధికారుల బృందం అంతా కలిసి 30 టన్నుల బోటును బ్యారేజీకి ఎలాంటి నష్టం కలగకుండా ఒడ్డుకు చేర్చారు. టీం వర్క్‌తో అతిపెద్ద జలగండాన్ని తప్పించిన మీ కృషికి హ్యాట్సాఫ్' అని అన్నారు. కాగా, పడవను పక్కకు తీసుకురావటానికి 30 మంది ఎన్డీఆర్ఎఫ్, 30 మంది ఎస్డీఆర్ఎఫ్, 100 మంది దాకా పోలీసు, భద్రతా సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు టీమ్, ఫైర్, ఇరిగేషన్ అధికారులు అవిశ్రాంతంగా శ్రమించారు. పెన్నా నది ప్రవాహానికి ఎదురెళ్లి మరీ పడవను పక్కకు తీసుకువచ్చారు. లేదంటే బ్యారేజీకి పెద్ద ఎత్తున డ్యామేజీ జరిగి ఉండేది. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ రెస్క్యూ ఆపరేషన్ జరిగింది.

## వయనాడ్ టూరిజం ప్రమోషన్.. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై బీజేపీ విమర్శలు

మొదటి పేజి తరువాయి

నేపథ్యంలో, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన కుర్చీని కాపాడుకునేందుకు హైకమాండ్‌ను ప్రసన్నం చేసుకునేందుకే ఈ పని చేస్తున్నారని ప్రతిపక్ష బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతోంది. వివరాల్లోకి వెళితే... ఈనెల 28న కేఎస్‌టీడీసీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో వయనాడ్ పర్యటనకు సంబంధించి రెండు రాత్రులు, మూడు రోజుల ప్యాకేజీని ప్రకటించింది. "ఉత్సాహం కావాలా? ప్రశాంతత కోరుకుంటున్నారా? రెండూ వయనాడ్‌లో పొందండి! అందమైన ట్రెక్కింగ్, జలపాతాలు, వన్యప్రాణులను కేఎస్‌టీడీసీతో కలిసి ఆస్వాదించండి. ప్రకృతిలో మీ అద్భుతమైన విహారం వేచి ఉంది" అంటూ పోస్ట్ పెట్టింది. ఈ పోస్ట్ వెలువడిన వెంటనే బీజేపీ నేతలు ప్రభుత్వంపై విమర్శల దాడిని ప్రారంభించారు. ఈ వ్యవహారంపై శాసనసభ ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ ఘాటుగా స్పందించారు. "వయనాడ్ జిల్లా కలెక్టర్‌గా, నిధులు సమీకరించే వ్యక్తిగా వ్యవహరించే ముఖ్యమంత్రిని కర్ణాటక ఇంకెంతకాలం భరించాలి?" అని ఆయన ప్రశ్నించారు. "మీరు కర్ణాటక పన్ను చెల్లింపుదారుల సొమ్ము రూ.10 కోట్లను కనీస ఆలోచన లేకుండా వయనాడ్‌కు రాసిచ్చారు. ఏనుగు దాడిలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.15 లక్షలు ఇచ్చారు. కొండచరియలు విరిగిపడితే వయనాడ్‌లో 100 ఇళ్లు కట్టిస్తామని ప్రకటించారు. ఇప్పుడు కర్ణాటక పర్యాటక సంస్థతో ప్రియాంక గాంధీ నియోజకవర్గానికి ప్రచారం చేయిస్తున్నారు" అని విమర్శించారు. ఉత్తర కర్ణాటక వరదలతో అతలాకుతలమవుతుంటే, అక్కడి రైతులను గాలికొదిలేశారని అశోక్ మండిపడ్డారు. "12.5 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. కానీ పరిహారం మాత్రం ఫైళ్లు, సర్వేలు, సాకుల్లోనే ఇరుక్కుపోయింది. కలబురగి, రాయచూర్, యాద్గిర్, బీదర్, విజయపుర, బాగల్‌కోట్, బెలగావిలకు వరద సాయం ఎక్కడ? మీ ప్రాధాన్యతలు ఏమిటి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. "ఇది దాతృత్వం కాదు. తన కుర్చీని కాపాడుకోవడానికి హైకమాండ్‌ను ప్రసన్నం చేసుకోవడమే. మాకు కర్ణాటక ముఖ్యమంత్రి కావాలి కానీ, ఢిల్లీ కీలుబొమ్మ కాదు. వయనాడ్ బ్రాండ్ అంబాసిడర్ వద్దు. నకిలీ గాంధీ కుటుంబానికి మా ఖజానాను ఏటీఎంగా మార్చొద్దు. కర్ణాటకకే మొదటి ప్రాధాన్యత, వయనాడ్‌కు కాదు" అని అశోక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరో బీజేపీ నేత సీటీ రవి కూడా స్పందిస్తూ, కర్ణాటక పర్యాటకాన్ని



అభివృద్ధి చేయాల్సిన కేఎస్‌టీడీసీ.. కన్నడిగులను వయనాడ్‌కు ఆహ్వానించడం ఏంటని ప్రశ్నించారు. ప్రియాంక గాంధీని సంతోషపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కన్నడ గౌరవాన్ని తాకట్టు పెడుతోందని ఆయన ఆరోపించారు. ఈ పరిణామం ప్రస్తుతం కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## సుంకాలతో వస్త్ర పరిశ్రమ కుదేలు!

డొనాల్డ్ ట్రంప్ సర్కార్ విధించిన సుంకాలు భారతీయ వస్త్ర పరిశ్రమ, ఎగుమతిదారులపై తీవ్రంగా పడింది. తమ ఆదాయం సగానికి పడిపోయినట్టు 34 శాతం వ్యాపార సంస్థలు నివేదించాయి. ఈ మేరకు కాన్ఫెడరేషన్ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (సీఐటీఐ) నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. భారత వస్త్ర ఎగుమతుల కు అతిపెద్ద మార్కెట్ అమెరికా. మన దేశ మొత్తం వస్త్ర ఎగుమతుల్లో అమెరికా వాటా 10.8 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం. భారత వస్త్ర ఎగుమతుల్లో ఇది సుమారు 30 శాతం. భారత ఎగుమతులపై ట్రంప్ సర్కార్ 25 శాతం అదనపు సుంకం, 25 శాతం జరిమానా, మొత్తంగా 50 శాతం సుంకం విధించింది. ఇది మన వస్త్ర ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీసింది. సెప్టెంబర్-అక్టోబర్ నెలల్లో 60 అగ్ర వస్త్ర ఎగుమతిదారులు, పరిశ్రమల సంఘాలతో మాట్లాడి సీఐటీఐ ఈ నివేదికను విడుదల చేసింది. పోటీని తట్టుకుని నిలబడటానికి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్నట్టు 67 శాతం ఎగుమతిదారులు తెలిపారు. ఈ క్రమంలో నష్టాలను భరించాల్సి వస్తున్నదని సీఐటీఐ సెక్రెటరీ జనరల్ చంద్రిమా ఛటర్జీ పేర్కొన్నారు. 'వస్త్ర పరిశ్రమ స్వల్ప మార్జిన్ కలిగిన వ్యాపారం. అయినప్పటికీ, వినియోగదారులను పోగొట్టుకోకుండా ఉండేందుకు చాలా కంపెనీలు డిస్కౌంట్లు ఇస్తూ నష్టాలను భరిస్తున్నాయి. అమెరికాతో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఏదైనా ఉపశమనం కలుగుతుందని వస్త్ర పరిశ్రమలు ఆశిస్తున్నాయి' అని ఛటర్జీ పేర్కొన్నారు. భారతదేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 2.3 శాతం వాటా కలిగిన, 4.5 కోట్ల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న వస్త్ర పరిశ్రమలు పెట్టుబడుల ప్రవాహం మందగించడం సహా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. దానికితోడు సుంకాల ప్రభావంతో అమ్మకాలు తగ్గిపోయి, ఆదాయాలు పడిపోయినట్టు భారతీయ వ్యాపారులు చెప్తున్నారు. అమెరికన్ల నుంచి డిస్కౌంట్ల కోసం అభ్యర్థనలు (30 శాతం), ఆర్డర్లను రద్దు చేయడం లేదా వాయిదా



వేయడం (25 శాతం), ఆర్డర్ మొత్తంలో కోత (20 శాతం) తదితర కారణాల వల్ల ఆదాయాలు గణనీయంగా పడిపోయినట్టు పేర్కొంటున్నారు. ఆర్డర్ల మందగమనం కారణంగా గోదాంలలో స్టాక్ పేరుకుపోయి 85 శాతం కంటే ఎక్కువ మంది భారతీయ ఎగుమతిదారులు సతమతమవుతున్నారు. గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 2025 సెప్టెంబర్‌లో వస్త్రాల ఎగుమతులు 10.34 శాతం తగ్గడం ఏ మాత్రం ఆశ్చర్యపరచలేదు. తత్ఫలితంగా చాలా మంది ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) తీవ్రమైన మూలధన వ్యయం కొరతను ఎదుర్కొంటున్నాయి. అంతేకాదు, మూలధన వ్యయం అవసరాలు 30 శాతానికి పైగా పెరిగినట్టు 40 శాతం మంది ఎగుమతిదారులు నివేదించారు. ఇది వస్త్ర రంగంలో పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడిని నొక్కిచెప్తున్నది. భారతీయ వస్త్రాలపై అమెరికా సుంకాల ప్రభావం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు ఆర్డర్ల రద్దుతోపాటు పోటీతత్వాన్ని తట్టుకునేందుకు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నాయి. వియత్నాం, బంగ్లాదేశ్ వంటి తక్కువ సుంకం ఉన్న దేశాలతో పోటీపడుతున్నందున పెద్ద, చిన్న పరిశ్రమలు కూడా తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నాయి. అంతా స్థిరపడిన తరుణంలో అకస్మాత్తుగా వచ్చిన మార్పు తమ వ్యాపారాలను నాశనం చేసిందని సూరత్‌కు చెందిన జేపీ కాచివాలా కంపెనీ డైరెక్టర్ ధర్మేష్ కాచివాలా ఆవేదన వ్యక్తం చేశారు. 'మేం పూర్తిగా అమెరికా మార్కెట్‌పై ఆధారపడ్డాం. యూఎస్ వినియోగదారులు కోరినట్టుగా అధిక నాణ్యతతో కూడిన వస్త్రాలను తయారు చేస్తాం. కాబట్టి, మా పెట్టుబడి ఎక్కువగా ఉంటుంది. సుంకాల నేపథ్యంలో దేశీయ మార్కెట్లపై దృష్టిసారించాలని ఇప్పుడు సలహా ఇస్తున్నారు. కానీ, పోటీ తీవ్రంగా ఉంది. అంతేకాదు, దేశీయ మార్కెట్ లాభదాయకం కాదు' అని ఆయన చెప్పారు. దేశంలోని వస్త్ర పరిశ్రమ కుదేలైంది. ఒక్క సూరత్‌లోనే ఉత్పత్తిలో 30-40 శాతం క్షీణత, రూ.7,200 కోట్లకు పైగా ఆదాయం కోల్పోయినట్టు అంచనా. ఈ నేపథ్యంలో కర్మాగారాలు పనిదినాలను తగ్గించుకుంటున్నాయి. డిమాండ్ పడిపోవడంతో వస్త్ర పరిశ్రమలు ప్రమాదంలో పడ్డాయి. పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉంది. కానీ, ఇది మూణ్నాలుగు నెలల్లో తగ్గిపోతుందని కాచివాలా అంచనా వేశారు. 'మేం ఇతర ఎగుమతి మార్కెట్లను అన్వేషిస్తున్నాం. కానీ, కొత్త మార్కెట్లలో పాగా వేసేందుకు కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. అమెరికాతో పోలిస్తే యూరోపియన్ మార్కెట్ల పరిమాణం చాలా తక్కువ. గత మూడు నెలలుగా మా పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు' అని ఆయన చెప్పారు.

# సంపాదకీయం

## గూగుల్ డేటా సెంటర్ అపోహలు వాస్తవాలు

విశాఖపట్నంలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్‌ను నిర్మించబోతోందనే వార్తలు వెలువడగానే అనేక ఇతర రాష్ట్రాలతో పాటు రాష్ట్రంలోని ప్రతిపక్షం కూడా ప్రభుత్వంపైన ప్రతికూలంగా స్పందించింది. తద్వారా అసలు 'డేటా సెంటర్' అంటే ఏమిటి? దీని ప్రాధాన్యం ఏమిటి? సమాజానికి దీని అవసరం ఉందా? అనే ప్రశ్నలు సహజంగానే తలెత్తుతాయి. మనం యూట్యూబ్‌లో సినిమానో, ఫేస్‌బుక్‌లో రీల్‌నో స్ట్రీమ్ చేసినప్పుడూబీ గూగుల్ పేనో ఫోన్ పేనో చెల్లింపుల కోసం వాడినప్పుడూ, గూగుల్‌నో, చాట్ జీపీటీనో ప్రశ్న అడిగినప్పుడూ, వాట్సాప్‌లో మెసేజ్‌లు పంపినప్పుడూ... ఈ డేటా అంతా ఎక్కడో ఒకచోట ఉండాలి. ఇది కేవలం 'క్లౌడ్'లో తేలుతూ ఉండదు. ఇది ప్రత్యేకమైన, అత్యంత సురక్షితమైన భవనంలో నెలకొల్పబడిన డేటా సెంటర్‌లో ఉంటుంది. డేటా సెంటర్‌లు కేవలం నిల్వ సౌకర్యాలు మాత్రమే కాదు, అవి మొత్తం డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు పునాదిగా ఉంటాయి. నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ఇంతటి ప్రాధాన్యం గల డేటా సెంటర్ల వ్యవస్థాపనలో టాప్ 10 దేశాల్లో కూడా లేదు. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్ పోటీలో ఇతర దేశాలకు అందనంత ఎత్తులో అమెరికా ఉన్నది. అక్కడ మార్చి 2025 నాటికి 5,426 డేటా సెంటర్లు ఉన్నాయి. అమెరికా తరువాత చైనాలో వేలాది డేటా సెంటర్లు ఉన్నాయి. వాటిలో హైపర్ స్కేల్ డేటా సెంటర్లు 100కు పైగా ఉన్నాయి. అలాగే జర్మనీలో 529, బ్రిటన్‌లో 523, ఫ్రాన్స్‌లో 322, ఆస్ట్రేలియాలో 314, నెదర్లాండ్స్‌లో 298, రష్యాలో 251, ఇటలీలో 173, మెక్సికోలో 168 డేటా సెంటర్లు ఉన్నాయి. డేటా సెంటర్ల నిర్వహణలో విద్యుత్ వినియోగం కీలకం కాబట్టి, వాటిని అవి వినియోగించే విద్యుత్ పరిమాణంతో కొలుస్తారు. 2023లో అమెరికాలోని డేటా సెంటర్‌లు 176 టెరావాట్%-%గంటల (%టెౌె్ర%) విద్యుత్‌ను ఉపయోగించాయి (1 టెరావాట్ గంటలు అంటే 10 లక్షల మెగావాట్ గంటలకు సమానం). ఇది అమెరికా మొత్తం విద్యుత్ వినియోగంలో దాదాపు 4.4శాతం. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ పెరుగుదలతో డేటా సెంటర్ల విద్యుత్ వినియోగం 2030 నాటికి 12శాతానికి పెరగవచ్చు. నీటి వినియోగం కూడా ఎక్కువే. అయితే లిక్విడ్ కూలెంట్ సాంకేతికతతో అది నిర్వహించగలిగే స్థాయిలోనే ఉంటుంది. ఈ లెక్కలను చూసినప్పుడు డేటా సెంటర్ల నిర్మాణంలో అమెరికాకు చేరువగా ఇప్పట్లో ఏ దేశమూ చేరుకోలేదని అర్థమవుతుంది. ఈ డేటా సెంటర్ల వ్యవస్థాపనలో భారతదేశం ఎక్కడుంది? భారతదేశం 138 డేటా సెంటర్లతో ప్రపంచంలో 13వ స్థానంలో ఉంది! అదనంగా, 2025 చివరికల్లా 1015 మెగావాట్ల సామర్థ్యంతో 45 కొత్త డేటా సెంటర్‌ల నిర్మాణం జరుగుతోంది. భారతదేశంలో డేటా వినియోగం వేగంగా పెరుగుతున్నది. ప్రపంచ డేటాలో 20శాతం భారతదేశం నుంచే వస్తోంది. జూన్ 2023లో ప్రచురితమైన ఎరిక్సన్ మొబిలిటీ నివేదిక ప్రకారం... 2028 నాటికి భారతదేశంలో ప్రతి వినియోగదారుడు నెలకు 62 జీబీ డేటాను వాడతాడని అంచనా. ఇది అమెరికా, పశ్చిమ యూరప్, దక్షిణ కొరియా, చైనా వంటి అభివృద్ధి చెందిన మార్కెట్‌లను కూడా అధిగమిస్తుంది. అయినప్పటికీ దేశం ఇప్పటికీ ప్రపంచంలో కేవలం 3 శాతంతో అతితక్కువ డేటా సెంటర్ సాంద్రతగల దేశాల్లో ఒకటిగా ఉంది. భారతదేశంలో క్రియాశీల ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 2025 ముగిసేనాటికి 90కోట్లకు చేరుకుంటుంది. దీనితో పోల్చినప్పుడు 2022లో అమెరికాలో రూ.30కోట్ల ఇంటర్నెట్ వినియోగదారులు మాత్రమే ఉన్నారు. భారతదేశంలోని డేటా సెంటర్లలో ఎక్కువ శాతం ముంబైలో ఉన్నాయి. చెన్నై రెండవ స్థానంలో ఉంది. దేశంలోని ఇతర డేటా సెంటర్ హబ్‌లు బెంగళూరు, హైదరాబాద్, నోయిడా , పూణే, కోల్‌కతా వంటి నగరాలలో ఉన్నాయి. అక్టోబర్ 14న విశాఖపట్నంలో ఒక భారీ హైపర్ డేటా సెంటర్‌ను నెలకొల్పనున్నామని గూగుల్ ప్రకటించింది. ఈ డేటా సెంటర్ 1%-%గిగావాట్ (1000 మెగావాట్లకు సమానమైన) సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అంటే ఇది యావత్ ప్రపంచంలోనే అత్యంత సామర్థ్యం గల డేటాసెంటర్ అవుతుంది. ఇప్పటివరకు అమెరికాలోని నెవేడాలో 660 మెగావాట్ల సామర్థ్యంతో ఒక డేటా సెంటర్ అత్యంత సామర్థ్యం గలదిగా ఉండేది. విశాఖపట్నం డేటా సెంటర్ 12 దేశాలలో విస్తరించి ఉన్న 'గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ ఏఐ' సెంటర్లలో భాగం అవుతుంది. రాబోయే అయిదేళ్లలో (2026%-%2030) సుమారు రూ. లక్షా 30వేల కోట్లతో దేశంలో మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూX%) హబ్‌ను విశాఖపట్నంలో గూగుల్ ఏర్పాటు చేస్తుంది. ఏఐ అభివృద్ధికి కేంద్రంగా పనిచేయడంతో పాటు, విశాఖపట్నం ఒక ప్రధాన కనెక్టివిటీ హబ్‌గా మారనుంది. ఎందుకంటే గూగుల్ దాని సబ్ సీ (సముద్రం అడుగున) కేబుల్ మౌలిక సదుపాయాలను అక్కడకు తీసుకువచ్చి, వాటిని దాని ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్‌తో అనుసంధానించనుంది. అంటే గూగుల్ ఏఐ టెక్నాలజీని తీసుకురావడమే కాకుండా, దాని సబ్ సీ కేబుల్, నెట్‌వర్క్ కనెక్టివిటీ హబ్ ద్వారా డిజిటల్ మౌలిక సదుపాయాలను కూడా నిర్మిస్తుంది. దీనితో ఆసియా%-%పసిఫిక్ ప్రాంతాలకు ప్రత్యక్ష సంబంధం ఏర్పడటమే కాకుండా, దానితో వచ్చే హై స్పీడ్ ఇంటర్‌నెట్ ఇతర కంపెనీల డేటా సెంటర్లు విశాఖపట్నానికి రావటానికి అవకాశం ఏర్పడుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్‌తో మాత్రమే ఒప్పందం చేసుకున్నప్పటికీ గూగుల్ అదానీ ఎంటర్‌ప్రైజెస్ డేటా సెంటర్ జాయింట్ వెంచర్ సంస్థ అదానీ కోనెక్స్, భారతీ ఎయిర్‌టెల్‌లను వ్యూహాత్మక భాగస్వాములుగా చేసుకుంది. దానితో రూ.85,000 కోట్ల ప్రాజెక్టుల అంచనా రూ. లక్షా 25వేల కోట్లకు పెరిగింది. విశాఖపట్నంలో ప్రత్యేకంగా నిర్మించిన డేటా సెంటర్‌ను సంయుక్తంగా స్థాపించడం,

# అన్యాయానికి పరిహారం



ఒక పెత్తందారు కన్నెర్ర చేయటం వల్లనో, ఒక ఉన్నతాధికారి కక్షబూనటం వల్లనో, లేదా వ్యవస్థలు ఏకమై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెట్టడం వల్లనో జైళ్లలో మగ్గి చివరకు నిర్దోషులుగా విముక్తులవుతున్నవారికి ఊరటనిచ్చే అంశమిది. అలాంటివారికి నష్టపరిహారం చెల్లించేందుకు అనువైన మార్గదర్శకాలు రూపొందించాలని సర్వోన్నత న్యాయస్థానం సంకల్పించింది. అమాయకుల్ని కేసుల్లో ఇరికించటం, ఏళ్ల తరబడి వారు జైలు పాలవటం మన దేశంలో ఎప్పటి నుంచో రొటీన్‌గా సాగిపోతోంది. నిందితులు నిర్దోషులని తేలినప్పుడు న్యాయస్థానాలు దర్యాప్తు చేసినవారినీ, ప్రాసిక్యూషన్‌నూ తప్పుబట్టడం తరచూ కనబడుతుంది. కానీ అందువల్ల ఒరిగేదేమిటి? సమాజం వారిని అమాయకులుగా, సాధారణ పౌరులుగా పరిగణించి ఆదరిస్తుందా? అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాల్లో అలాంటివారు నష్టపరిహారం పొందేందుకు నిబంధనలున్నాయి. అమెరికాలో జైల్లో మగ్గిన కాలానికి ఏడాదికి 50,000 డాలర్ల చొప్పున పరిహారం చెల్లిస్తారు. బ్రిటన్‌లో దీర్ఘకాలం జైల్లో ఉన్న నిర్దోషులకు 10 లక్షల పౌండ్లు ఇస్తారు. జర్మనీలో ఇది రోజుకు 75 యూరోలు. మన దేశంలో అభాగ్యులు కేసుల నుంచి విముక్తి పొందటమే అదృష్టమన్నట్టు సరిపెట్టుకుంటున్నారు. పరిహారం సంగతలా ఉంచి వారికి ప్రభుత్వం నుంచి క్షమాపణైనా దక్కటం లేదు. శిక్ష పడుతున్న కేసులు మన దేశంలో ఏటా సగటున 54 శాతం మించటం లేదన్న గణాంకాల్ని గమనిస్తే ఇలాంటి అభాగ్యులెందరో అర్థమవుతుంది. పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు భావించిన కేసు పూర్వాపరాలు చూస్తే ఈ నిర్ణయం ఎంత సరైందో అర్థమవుతుంది. మహారాష్ట్రలో 2013లో ఒక మైనర్‌పై అత్యా చారం చేసి హతమార్చాడన్న కేసులో ఇరుక్కుని జైల్లో మగ్గుతూ, 2019లో ఉరిశిక్ష పడిన నిరుపేద పౌరుడి కథ ఇది. ఆయన పన్నెండేళ్ల కారాగారవాసంలో ఆరేళ్లు ఉరికంబం నీడన బతుకీడ్చాడు. అతణ్ణి అన్యాయంగా ఇరికించారనీ, దర్యాప్తు మొత్తం తప్పులతడకనీ సుప్రీంకోర్టు నిర్ధారించింది. ఈ ఏడాది ఇంతవరకూ ఉరిశిక్ష పడిన ముగ్గురు ఖైదీల విషయంలో సుప్రీంకోర్టు ఇలాంటి తీర్పే ఇచ్చింది. నిజానికి 2014లోనే ఒక కేసులో తీర్పునిస్తూ క్రిమినల్ కేసుల్లో నిందితులు నిర్దోషులుగా తేలితే దర్యాప్తు అధికారుల్ని బాధ్యులుగా పరిగణించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అది ఏ మేరకు అమలవుతున్నదో అనుమానమే. అమాయకులపై తప్పుడు కేసులు బనాయించటం వల్ల అనేక విధాల నష్టం. నిజమైన దోషులు తప్పించుకు తిరుగుతూ అవే నేరాల్ని పదే పదే చేస్తుంటారు. అమాయక పౌరులు నిస్సహాయంగా జైల్లో మగ్గుతారు. దోషులు తప్పించుకు తిరుగుతున్నా, చేయని నేరానికి నిర్దోషులు శిక్ష అనుభవిస్తున్నా ప్రజలకు చట్టబద్ధ పాలనపై విశ్వాసం పోతుంది. రాజ్యాంగంలోని 21వ అధికరణం జీవించే హక్కుకూ, వ్యక్తి స్వేచ్ఛకూ పూచీ పడుతున్నా దానికి అనుగుణంగా అక్రమ కేసుల వల్ల జైలు పాలైనవారికీ, ఆలస్యంగా న్యాయం దక్కినవారికీ పరిహారం చెల్లించే చట్టాలు లేవు. జీవితంలో విలువైన కాలాన్నీ, స్వేచ్ఛనూ, పరువు మర్యాదలనూ కోల్పోయి మానసి కంగా కుంగిపోయినవారికి పరిహారం పొందే హక్కుండి తీరాలి. మానవీయ దృక్పథంతో న్యాయస్థానాలు కొన్ని కేసుల్లో పరిహారానికి ఆదేశిస్తున్నాయి. బాధితులందరికీ న్యాయం జరగాలంటే తగిన చట్టం అవసరం. తొంభై శాతం అంగవైకల్యం ఉన్న ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా, మరికొందరు తప్పుడు కేసుల పర్యవసానంగా పదేళ్లు కారాగారంలో మగ్గటం, చివరకు నిర్దోషులుగా విడుదల కావటం ఇటీవలి వైనం. విడుదలైన కొన్నాళ్లకే ప్రొఫెసర్ సాయిబాబా తీవ్ర అనారోగ్యంతో కన్నుమూశారు. 2017లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ సందర్భంగా పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశారని ఆరోపిస్తూ 17 మందిపై దేశద్రోహ నేరంతో సహా పలు కేసులు పెట్టగా ఆరేళ్ల తర్వాత నిర్దోషులుగా బయటపడ్డారు. గూఢచర్యం, దేశద్రోహం కేసుల్లో ఇరుక్కున్న ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ రూ. 50 లక్షల పరిహారం పొందటానికి రెండు దశాబ్దాలు పట్టింది. ఇలాంటి పోకడలు ఆగాలంటే, తప్పుడు కేసుల పర్వానికి తెరపడాలంటే పరిహారం చెల్లించే విధానం రావాల్సిందే!

# పెన్షన్ వ్యవస్థలో మార్పులు.. న్యాయమా, అన్యాయమా?




భారతదేశంలో ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం పొందే పెన్షన్ వారి జీవిత భద్రతకు, గౌరవానికి ఆధార స్తంభం. ఇది కేవలం ఒక ఆర్థిక లావాదేవీ కాదు. ప్రభుత్వ సేవకు అంకితమైన జీవితానికి గల గుర్తింపు. కానీ గత 21 సంవత్సరాలుగా పెన్షన్ వ్యవస్థలో సంభవించిన మార్పులు ఉద్యోగులలో గందరగోళాన్ని, అస్థిరతను కలిగించాయి.

టెట్ అర్హత సాధిస్తేనే.. పరిపూర్ణమైన ఉపాధ్యాయులా?

నేడు పాత పెన్షన్ పద్ధతి, కాంట్రిబ్యూటరీ పెన్షన్, గ్యారంటీడ్ పెన్షన్ అనే మూడు వ్యవస్థలు వర్తిస్తున్నాయి. వీటిలో ఏపీఎస్ అనేది పాత, సంపూర్ణ భద్రతనిచ్చే పద్ధతి కాగా, సీపీఎస్ అనేది మార్కెట్ ఆధారిత, అనిశ్చిత ఫలితాల పద్ధతి. జీపీఎస్ అనేది మధ్యే మార్గం అన్న పేరు మీద వచ్చిన ప్రతిపాదన.

భారత నిర్ణయాలు.. ట్రంప్ నోట నిజమేనా?

ఓపీఎస్.. భద్రతకు సంకేతం!

ఓపీఎస్ పద్ధతి ప్రకారం 2004 జనవరి 1కు ముందు నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం తమ చివరి వేతనం 50% పెన్షన్‌గా పొందుతారు. పెన్షన్‌పై కరవు భత్యం ప్రతి ఆరు నెలలకోసారి పెరుగుతూ వస్తుంది. ఇది సహకారేతర వ్యవస్థ, అంటే ఉద్యోగి నుండి ఎటువంటి విరాళం అవసరం లేదు. మొత్తం బాధ్యత ప్రభుత్వానిదే. పెన్షన్‌తో పాటు కుటుంబ పెన్షన్ కూడా లభిస్తుంది. ఈ పద్ధతి లక్షలాది మంది ఉద్యోగుల, పెన్షన్‌దారుల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకొచ్చింది. ద్రవ్యోల్బణం, ఆరోగ్య ఖర్చులు, వృద్ధాప్య దశలో ఏర్పడే అవసరాలకు ఇది భద్రతా చట్రంలా నిలిచింది. ఓపీఎస్ పెన్షన్ అనేది ఒక హక్కు, దయా పథకం కాదు. ప్రభుత్వం తమ ఉద్యోగులను సురక్షితంగా పదవీ విరమణ చేయించడానికి ఇచ్చిన రాజ్యాంగబద్ధమైన హామీ.

పొదుపు.. దేశ ఆర్థిక భద్రతకు పునాది!

సీపీఎస్.. అనిశ్చిత భవిష్యత్తు!

2004 జనవరి 1 తర్వాత నియమితులైన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం సీపీఎస్, ఎన్‌పీఎస్ పద్ధతిని అమలు చేసింది. ఈ పద్ధతిలో ఉద్యోగి తన వేతనం (బేసిక్ ం డీఏ)లో 10%, ప్రభుత్వం 14% చెల్లిస్తారు. ఈ మొత్తం పెన్షన్ ఫండ్ మేనేజర్ల ద్వారా మార్కెట్‌లో పెట్టుబడి చేయబడుతుంది. రిటైర్మెంట్ సమయానికి కూడిన మొత్తం ఆధారంగా ఉద్యోగి ఒక భాగాన్ని (సుమారు 40%) యాన్యుటీ కంపెనీకి ఇవ్వాలి. ఆ యాన్యుటీ కంపెనీ ఇచ్చే వడ్డీ రేటుపైనే నెలవారీ పెన్షన్ ఆధారపడి ఉంటుంది. అంటే మార్కెట్ పనితీరు, వడ్డీ రేట్లు, పెట్టుబడి లాభాలు.. ఇవన్నీ కలిపి పెన్షన్ మొత్తాన్ని నిర్ణయిస్తాయి. అందువల్ల సీపీఎస్ ఉద్యోగులకు పెన్షన్‌పై హామీ ఉండదు. దీంట్లోని ముఖ్య లోపాలు ఏమిటంటే పెన్షన్ స్థిరంగా ఉండదు. కరువు భత్యం (డీఏడీఆర్) వర్తించదు. ద్రవ్యోల్బణానికి రక్షణ లేదు, తక్కువ వేతన ఉద్యోగులకు తక్కువ పెన్షన్ అనేది వృద్ధాప్యంలో ఆర్థిక అస్థిరత. అందుకే సీపీఎస్ పద్ధతిపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు (హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ మొదలైనవి) ఏపీఎస్ పునరుద్ధరణ దిశగా అడుగులు వేస్తున్నాయి.

శతాబ్దపు సేవా యజ్ఞం.. ఆర్‌ఎస్‌ఎస్ ప్రయాణం

జీపీఎస్.. మధ్యేమార్గ ప్రతిపాదన

సీపీఎస్ వల్ల కలిగిన అసంతృప్తిని దృష్టిలో ఉంచుకుని కొంతమంది ఆర్థిక నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వాలు జీపీఎస్ అనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నాయి. దీనిలో ఉద్యోగి విరాళం కొనసాగుతుంది, కానీ ప్రభుత్వం కనీసం చివరి వేతనానికి 50% పెన్షన్ హామీ ఇస్తుంది. అలాగే కరువు భత్యంను పాక్షికంగా ఇవ్వాలనే సూచన ఉంది. ఇది మార్కెట్ లాభాలు, ప్రభుత్వ హామీ కలయికతో కూడిన పద్ధతి. కానీ దీని స్పష్టమైన చట్టబద్ధ రూపం, ఆర్థిక బాధ్యతల లెక్కలు ఇంకా రూపొందించబడలేదు..

ఇదే న్యాయమైన పెన్షన్ హక్కు!

సీపీఎస్ వల్ల ఉద్యోగుల భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. పదవీ విరమణ తర్వాత 30%-%40 సంవత్సరాల జీవితాన్ని మార్కెట్ అదృష్టంపై ఆధార పెట్టడం అన్యాయం. దేశం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఉద్యోగుల జీవిత భద్రత తగ్గిపోవడం సామాజిక ద్రోహం. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు, అది దయా దానం కాదు. ప్రభుత్వం ఉద్యోగి నుండి సేవలు తీసుకున్నప్పుడు, అతని వృద్ధాప్య భద్రతను కూడా భరిస్తానని నైతికంగా, చట్టబద్ధంగా హామీ ఇవ్వాలి. రిటైర్డ్ ఉద్యోగులకు ఓపీఎస్ పునరుద్ధరణతోనే నిజమైన న్యాయం జరుగుతుంది. అదే సమయంలో, ఆర్థిక నియంత్రణ కోసం ప్రభుత్వం జీపీఎస్ వంటి మధ్యే మార్గాన్ని పరిశీలించవచ్చు. కానీ పెన్షన్‌కు హామీ తప్పనిసరి. ఉద్యోగులకు సేవ చేసిన తర్వాత గౌరవప్రదమైన జీవితం గడపడం వారి హక్కు. ఇది కేవలం పెన్షన్ సమస్య కాదు. ప్రభుత్వ నైతిక బాధ్యత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు సంబంధించిన అంశం.

# తెలంగాణ ఆర్థిక చోదకశక్తి కేసీఆర్

**2014లో తెలంగాణ ఏర్పడ్డ నాడు వ్యవసాయం సంక్షోభంలో ఉన్నది. పవర్ హాలీడేలపై పరిశ్రమల యాజమాన్యాలు ఉద్యమిస్తున్నాయి.**



కరెంట్ కష్టాలతో రాష్ట్రం మొత్తం చీకటిలో మగ్గుతున్నది. ఉమ్మడి రాజధాని పేరిట హైదరాబాద్‌లో ఆంక్షలు అమలవుతున్నాయి. వలస పాలనలో 60 ఏండ్ల విధ్వంసం తర్వాత ఏది, ఎక్కడ, ఏ స్థితిలో ఉందో స్పష్టత లేని అయోమయ వాతావరణంలో కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణ ప్రక్రియ మొదలైంది. తెలంగాణలో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి రెండేండ్ల సమయం పట్టవచ్చని, అందరూ సహకరించాలని అంతకుముందు ఎన్నికల సభల్లోనే ప్రజలను కేసీఆర్ కోరారు. ఒకవైపు ఏడు మండలాలతో పాటు సీలేరు విద్యుత్తు కేంద్రాన్ని ఆంధ్రలో కలపడం, కాళ్లల్లో కట్టెలు పెట్టినట్టు విద్యుత్తు పీపీఏలను చంద్రబాబు రద్దు చేయడం వంటి అనేక సమస్యలు తొలి ప్రభుత్వానికి స్వాగతం పలికాయి. వాటన్నింటిని అధిగమించి రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే కేసీఆర్ విద్యుత్తు సమస్యను తీర్చారు. తద్ద్వారా దేశంలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చిన తొలి రాష్ట్రంగా కీర్తి గడించారు. ఏదైనా సమస్యను పైపైన నామ్ కే వాస్తే అన్నట్టు అర్థం చేసుకుని, చూపే పరిష్కారం తాత్కాలికంగా తీవ్రతను తగ్గించినా దీర్ఘకాలికంగా ఆ సమస్య ఇంకా పెద్దదవుతుంది. కానీ, సమస్య మూలాల్లోకి వెళ్లి, కారణాలను విశ్లేషించి, మూలాల్లోంచి దాన్ని తొలగించేలా పరిష్కారం చూపితే క్రమంగా సమస్య తీవ్రత తగ్గుతుంది. కొంతకాలానికి ఆ సమస్యే కనుమరుగవుతుంది. కేసీఆర్ చేసింది ఇదే. కరెంట్ ఎప్పుడొస్తదని ఎదురుచూసే స్థితి నుంచి కరెంట్ పోతే వార్త అనే స్థాయికి తెలంగాణను తీసుకువచ్చారు కేసీఆర్. కరెంట్ కోసం ఇందిరాపార్కు వద్ద పరిశ్రమల యజమానులు ధర్నా చేసిన రోజుల నుంచి 2023 నాటికి తలసరి విద్యుత్తు వినియోగంలో జాతీయ సగటు (1,196 యూనిట్ల)ని మించి దాదాపు రెండింతలు (2,166 యూనిట్లు) పెరిగే స్థితికి చేర్చారు. ఈ ఆధునిక యుగంలో విద్యుత్తు ఒక నిత్యావసరం. మౌలిక వసతులతోపాటు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లలో తీసుకొచ్చిన మార్పులు, క్వాలిటీని మెయింటెన్ చేయడం, గత పదేండ్లలో ఈ రంగంలో పెద్ద మొత్తంలో పెట్టిన మూలధన వ్యయంతో తెలంగాణ స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 7,778 మెగావాట్ల నుంచి 25 వేల మెగావాట్లకు చేరుకున్నది. తెలంగాణను పవర్ బ్యాంక్‌గా మార్చిన ఘనత కేసీఆర్‌దే. ఇక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయానికి వస్తే, 2014లో రూ.40 వేల కోట్ల రెవెన్యూ ఆదాయంతో సమస్యల వలయంలో మొదలైన తెలంగాణ ప్రయాణం 2023 నాటికి రూ.1.6 లక్షల కోట్ల రెవెన్యూ ఆదాయానికి చేరింది. ఈ దశాబ్ద కాలంలో ఏ రాష్ట్రం కూడా ఇంతటి రెవెన్యూ పెరుగుదలను చూడలేదు. దీని వెనుక కఠోర శ్రమ ఉంది. కేంద్రం మద్దతు లేకుండానే, కేంద్రం పెట్టే ప్రజాకంటక విధానాలను తట్టుకొని, వారిచ్చే తాయిలాల వంటి సబ్సిడీలకు ఆశపడకుండా కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని చూసింది. బలమైన రాష్ట్రాలే బలమైన దేశానికి నాంది అని చెప్పే కేసీఆర్ ఫెడరల్ నినాదాన్ని ముందుగా తన పాలనలో, తన రాష్ట్రంలో అమలుచేసి చూపించారు. ప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిపెట్టారు. గ్రామాల నుంచి మండలాలకు రోడ్లు, మండలాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లు, గ్రామ గ్రామాన పల్లె ప్రకృతి వనాలు, ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ, సమయానికి చెరువులను నింపడం, చేప పిల్లల పంపిణీ, శ్మశానవాటికల నిర్మాణం, చెత్త సేకరణ, హరితహారం, 24 గంటల కరెంట్, చెక్ డ్యాంల నిర్మాణం, రైతు వేదికలు, గురుకుల పాఠశాలలు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు.. ఇవన్నీ కేసీఆర్ ప్రభుత్వ ప్రగతి సాధ నాలు. ఇవే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసి రాష్ట్ర రెవెన్యూ పెరుగుదలకు దోహదపడ్డాయి. కాలంతోపాటు అర్బన్ రెవెన్యూ పెరగడం ఎక్కడైనా సహజమే. కానీ, రూరల్‌లో ఈ స్థాయిలో రెవెన్యూ పెరగడమనేది కేవలం తెలంగాణలోనే, కేసీఆర్ పాలనలోనే సాధ్యపడింది. నైపుణ్యం గల మానవ వనరులున్న తెలంగాణలో మన మాంసం అవసరాలను రాష్ట్రంలోనే తీర్చుకోలేమా? ఎందుకు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద స్థాయిలో గొర్రెలను దిగుమతి చేసుకుంటున్నాం? అని కేసీఆర్ ప్రశ్నించుకున్నారు. ఆ ప్రశ్నల నుంచే గొర్రెల పంపిణీ పథకమనే సమాధానం పుట్టింది. ఆ పథకం మూలంగా రాష్ట్రంలో గొర్రెల సంఖ్యతోపాటే ఆయా వర్గాల ఉపాధి, వారి కొనుగోలు శక్తి పెరిగాయి. ఇవి రాష్ట్ర ప్రగతికి దోహదపడ్డాయి. గొర్రెల పెంపకంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. అత్యధిక తలసరి మాంసం అందుబాటులో ఉన్న రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ చెరువుల్లో కనుమరుగైన ఎర్ర రొయ్యలు, మంచినీటి చేపలు, చెరువులను ఎల్లప్పుడూ నీటితో నింపడం ద్వారా గ్రామీణ వ్యవస్థకు ఒనగూడే ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాల గురించి కేసీఆర్ సూక్ష్మంగా చర్చించిన సందర్భాలెన్నో. ఒక్కొక్క పని చేస్తూ, ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆయన చేసిన పనులు, తద్వారా గ్రామాల్లో జరిగిన ప్రగతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసింది. జనాభా ఎక్కువ ఉన్నచోట పెరిగిన మౌలిక వసతులు, ఉపాధి, సగటు గ్రామీణ తెలంగాణ కొనుగోలు శక్తే ప్రగతికి సూచికలు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు టైర్-2 నగరాలు, గ్రామాల్లో మూలధన పెట్టుబడిపై ఎక్కువగా దృష్టిసారించింది. అలాగే కేసీఆర్ హయాంలో సంక్షేమం కూడా అభివృద్ధికి దోహదపడే విధంగా సాగింది. సంక్షేమ పథకాలు పొందిన వర్గాల్లో మారిన వారి జీవనశైలి, పెరిగిన ఆత్మవిశ్వాసం, భవిష్యత్తుపై ఆశలతో మరింత మెరుగైన వృద్ధి వైపు అడుగులు వేసేలా చేశాయి. పెరిగిన సామాన్యుల జీవన ప్రమాణాలు ఆర్థిక వ్యవస్థకు మరింత దోహదం చేశాయి. ప్రతీ రంగంలోనూ ఉపాధికి కొత్త అవకాశాలు పుట్టుకొచ్చాయి. పింఛన్లు, రైతుబంధు, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపి ణీ, దళిత బంధు, బీసీ బంధు, 24 గంటల కరెం ట్, గ్రామాలకు మ్యాచింగ్ గ్రాంట్లు, రైతు బీమా లాంటి పథకాల ద్వారా నేరుగా గ్రామాల్లోకి డబ్బును పంపించడంతో వలసలు ఆగాయి. వలసల వాపస్‌నూ మనం చూశాం. స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు పుంజుకున్నాయి. తాము ఉన్నకాడనే ఉపాధి దొరుకుతుందనే ధీమా ప్రజల్లో కలిగింది. ఇలాంటి భరోసా కల్పించడమే కదా ఇంటి పెద్దగా ప్రభుత్వం చేయాల్సిన పని. వ్యవసాయం విషయంలో చెప్పుకోవాలంటే చర్విత చరణమే. మన దగ్గర పంట కొనలేక కేంద్రమే చేతులెత్తేసింది. కేంద్రం మీద ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వమే ధర్నా చేయాల్సినంత పంట పండింది తెలంగాణలో. వలసల జిల్లాలని పేరుపడ్డ పాలమూరు, కరీంనగర్‌లలో పక్క రాష్ట్రాల కూలీలు వచ్చినా ఇంకా డిమాండ్ ఉందంటే వ్యవసాయ రంగంలో ఏ స్థాయిలో ఉపాధి పెరిగిందో అర్థం చేసుకోవాలి. అత్యధిక జనాభా ఆధారపడిన వ్యవసాయాన్ని తొలి ప్రాధాన్యంగా భావించి నీళ్లు, కరెంట్, మార్కెటింగ్‌తో పాటు పెట్టుబడి కోసం రూ.72 వేల కోట్లను రైతుబంధు రూపంలో ఇవ్వడంతో పంట ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు, ఉపాధి పెరగడం, వ్యవసాయ ఆధారిత రంగాల్లో ప్రగతితో తెలంగాణలో వచ్చినంత మార్పు.. ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా రాలేదు. తెలంగాణను ఎంఎస్ స్వామినాథన్ మెచ్చుకున్నారు. ఐక్యరాజ్యసమితి పొగిడింది. దేశం స్ఫూర్తిపొంది రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలను కాపీ కొట్టింది. కేసీఆర్ ప్రభుత్వం ఎంత నిశిత పరిశీలనతో, ప్రగతికాముకంగా పనిచేసిందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. కమలనాథులు ఊదరగొట్టే గుజరాత్ మోడల్ నుంచి ఒక్కటంటే ఒక్క పథకాన్నీ దేశం ఈ స్థాయిలో ఆమోదించలేదు. కానీ, అనతికాలంలోనే తెలంగాణ మోడల్ అంటే ఏంటో దేశం చూసింది. దేశాన్ని మనవైపు చూసేలా చేశారు కేసీఆర్.

## పనిచేసే ప్రభుత్వం.. అనుభవజ్ఞుడైన నాయకుడు ఉండబట్టే ప్రాణ, ఆస్తినష్టం తగ్గింది : మాజీమంత్రి ప్రత్తిపాటి.




పసుమర్రు **(అక్షర విజేత):** మొంథా తుపానుతో నిరాశ్రయులైన పసుమర్రు ఎస్టీ కాలనీ నిర్వాసితులకు రూ.3వేల నగదు, 25 కిలోల బియ్యం, 6 రకాల నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి. గత పాలకులు ప్రజల్ని గాలికి వదిలేసి.. రోడ్లు, డ్రైనేజ్ ల నిర్వహణను పట్టించుకోనందునే నేడు ప్రజలకు కష్టాలు : ప్రత్తిపాటి. తుపాను విలయంతో ఇళ్లు కోల్పోయిన వారు ఇంటి నిర్మించుకుంటే ప్రభుత్వ సాయం అందేలా చూస్తామని, ఇంటి స్థలాలు కూడా త్వరలోనే ప్రభుత్వం మంజూరు చేస్తుందని, పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పరిహారం అందేలా అధికారులు చొరవచూపాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం రాత్రి ఆయన తుపాను వరదతో నీటమునిగి నిరాశ్రయులైన పసుమర్రు ఎస్టీ కాలనీ నిర్వాసితులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఆర్థిక సాయం, బియ్యం, 6 రకాల నిత్యావసరాలు అందించారు. ఇంటిలో ఒక్కరుంటే రూ.1000లు 25 కేజీల బియ్యం... నిత్యావసరాలు.. ఇద్దరుంటే రూ.2,000, బియ్యం, నిత్యావసరాలు.. ముగ్గురు అంతకంటే ఎక్కువ ఉన్నవారికి రూ.4,000 బియ్యం నిత్యావస రాలను 205 మందికి ప్రత్తిపాటి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాసితుల్ని ఉద్దేశించి మాట్లాడారు. పసుమర్రు గ్రామస్తులు, అధికారులు సకాలంలో స్పందించి ఎస్టీ కాలనీలో ప్రాణనష్టం జరక్కుండా సకాలంలో స్పందించి ప్రజల్ని కాపాడారని ప్రత్తిపాటి చెప్పారు. పనిచేసే ప్రభుత్వం ఉంటే ప్రజలకు, రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని మరోసారి కూటమిప్రభుత్వ పనితీరు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం నిరూపించిందన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని గాలికి వదిలేసి, పల్లెలు.. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజ్ ల వ్యవస్థను పట్టించుకోనందునే, మొంథా తుపాను తీవ్రత వల్ల వరదనీరు పొలాల్ని, ఇళ్లను ముంచేసిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గతపాలకులు ఉంటే ప్రజల బతుకులు నీళ్లలోనే తెల్లారిపోయేవని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ మొంథా తుపాను ఏర్పడింది మొదలు ఈ రోజువరకు కూడా నిత్యం రాత్రింబవళ్లు పర్యవేక్షించి, సమర్థతతో రాష్ట్రంలో ఆస్తి.ప్రాణనష్టం లేకుండా చూశారన్నారు. చంద్రబాబు వంటి అనుభవజ్ఞుడు ఉండబట్టే.. మొంథా ప్రభావం రాష్ట్రంపై అధికంగా ఉన్నా.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా వేగంగా స్పందించి ప్రజలకు అండగా నిలిచిందన్నారు భవిష్యత్ లో పసుమర్రు గ్రామానికి ఎలాంటి వరద లేకుండా చూస్తామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, తేళ్ల సుబ్బారావు, ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, గ్రామ నాయకులు జాలాది సుబ్బారావు, కొడాలి శ్రీనివాసరావు, చైతన్య, గద్దె చౌదరి, కిషోర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, ఎంపీడీవో, అధికారులు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు నేత.. కన్నుమూత



తాడేపల్లిగూడెం **(అక్షర విజేత)** :పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పశ్చిమగోదావరి జిల్లా సిపిఎం కార్యదర్శి ప్రముఖ కార్మిక నేత చింతకాయల బాబురావు గుండెపోటుతో గురువారం ఆకస్మికంగా మరణించారు. జిల్లాలో కార్మిక వర్గానికి సుదీర్ఘకాలం నాయకత్వం నుంచి ఎన్నో పోరాటాలలో పాల్గొన్న పోరాట యోధుడు బాబురావు. అకస్మాత్తుగా అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను రాజమండ్రి ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. ఆయన మరణ వార్త జిల్లా సిఐటియు, సిపిఎం శ్రేణులును కార్మిక వర్గాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. 1962 జూన్ 4వ తేదీన ఆయన మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఇంటర్మీడియట్ చదివి డిక్టేషన్లో బిఎఎన్ఏ పూర్తి చేశారు. ఆయన భార్య శ్రీదేవి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. గణపురం మండలంలో కార్మికుడిగా తన ప్రస్తానని ప్రారంభించి అనేక సంఘాలను ఏర్పాటు చేసి సిపిఎం పార్టీకి పూర్తి కాలం కార్యకర్తగా వచ్చి తాడేపల్లిగూడెంలో సిఐటియు కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడంలో ఎనలేని కృషి చేశారు. ఎన్ని నిర్బంధాలు అవరోధాలు వచ్చిన పోరాటాలకు వెను తీయలేదు. ఒక సమయంలో జైలు జీవితాన్ని కూడా అనుభవించినప్పటికీ ఎన్ని బాధలు ఇబ్బందులు ఎదురైనా ఎర్రజెండాను వదలకుండా తుది శ్వాస వరకు ఉద్యమంలోనే కొనసాగారు. మొదటిసారి తాడేపల్లిగూడెం తాలూకా సిపిఎం కార్యదర్శిగా పనిచేసే సిఐటియు పట్టణ కమిటీ నుంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షులుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా పనిచేశారు. మిలి టెంట్ గా సుదీర్ఘకాలం కార్మికు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఆయన భౌతికకాయంపై సిపిఎం సీనియర్ నేత మంతెన సీతారాం పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు, బలరాం, సూర్యారావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారావమ్మ,



అజయ్ కుమార్, ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఐ జే సెక్రటరీ జనరల్ దూ సనపూడి సోమ సుందర్, నరసింహారావు, ధనలక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్సీ బొర్ర గోపి మూర్తి, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతగోపాలం, కర్రీ నాగేశ్వరరావు, పి ప్రతాప్, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిలో సురేంద్ర, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, విజయనగరం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి కృష్ణారావు, నంద్యాల జిల్లా కార్యదర్శి రమేష్, గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు, వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం.భాస్కరయ్య, కృష్ణ జిలా కార్యదర్శి వై.నరసింహారావు, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి గోవిందరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జయరాం సంతాపం తెలియజేశారు.

## 2000లో తులం బంగారం

## ధర తెలిస్తే వెంటనే టైమ్ మెషీన్ కావాలంటారు.

బాబోయ్ బంగారం అన్నారు మొన్నటిదాకా.. ఇలాగైతే ఇంకే కొంటామని వెనక్కితగ్గారు. లక్షన్నర అవుతుందని అంచనాలేశారు. కానీ రాకెట్‌లా దూసుకెళ్లిన పసిడి నిదానంగా కిందికి దిగొస్తోంది. ఈ పాతికేళ్లలో మరీ ముఖ్యంగా గడచిన ఐదేళ్లలో అసాధారణంగా పెరిగింది బంగారం ధర. 2000లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 4వేల 400 ఉంది. 2010లో 20వేల 728 అయింది. అంటే పదేళ్లలో నాలుగురెట్లు పెరిగింది. 2020లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 50వేల 151కి చేరింది. 2020 టూ 2025 దాకా అంటే ఈ ఐదేళ్లకాలంలో రీసెంట్‌గా లక్ష క్రాస్ చేసింది.పదిహేనేళ్లలో ఐదు రెట్లు.. జస్ట్ ఐదేళ్లలో 60 శాతం పెరుగుదల. 2025లో బంగారం రేటు ఏకంగా 39 శాతం మేర పెరిగింది. అంతకు ముందు 2024లో 27 శాతందాకా పెరిగింది గోల్డ్. కొన్నేళ్లుగా ఆకాశమే హద్దన్నట్లు దూసుకుపోయాయి పసిడి ధరలు. ఈనెలలోనే రికార్డు రేటును నమోదుచేసిన కనకానికి ఇక పట్టపగ్గాలు ఉండవనుకున్నారు. కానీ పెరుగుట విరుగుటకొరకే అన్నట్లు బంగారం నేలకు దిగొస్తోంది. దేశీయ మార్కెట్లో సరికొత్త రికార్డును టచ్‌చేసిన పసిడిధర కొన్ని రోజులుగా తగ్గుముఖం పడుతోంది. ఈ ఏడాది పసిడి ధరల్లో హెచ్చుతగ్గులెలా ఉన్నాయో ఓసారి పరిశీలిద్దాం..గోల్డ్‌రేట్ రికార్డ్ స్థాయికెళ్లిందీ.. డౌన్‌ఫాల్ మొదలైందీ ఈ ఏడాదే. అప్‌అండ్‌డౌన్ ఎలా ఉందో ఓసారి గమనిస్తే..ఫిబ్రవరి నెలలో 85వేల 300 రూపాయలు మార్చిలో కాస్త పెరిగి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 87వేల 550 ఏప్రిల్‌లో ఒక్కసారిగా 98వేలకు పెరిగింది బంగారం ధర జూన్ నెలలో అందరినీ ఆశ్చర్యపరుస్తూ లక్ష మార్క్ దాటింది ఆగస్టులో లక్షా 5వేల 170కి చేరుకుంది 10గ్రాముల ప్యూర్‌గోల్డ్ సెప్టెంబరునెలలో స్పీడ్ పెంచి లక్షా 17వేల 570కి చేరింది అక్టోబరు 17 పసిడి కొత్త రికార్డ్ నమోదైంది. ఏకంగా లక్షా 32వేల 770 రూపాయలైంది అక్టోబరు 30.. అంటే ఇవాళ్టి రేటు రూ.1,23,150 కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్లు కనకం నేలచూపులు చూట్టానికి బోలెడన్ని ఈక్వేషన్స్ ఉన్నాయి. యుద్ధభయం తగ్గినా, అమెరికా ఫెడరల్ వడ్డీరేట్లను టచ్‌చేసినా గోల్డ్ రేట్ ఎఫెక్ట్ అవుతుంది. అసాధారణంగా పెరిగాక ఎక్కడోచోట కరెక్షన్ అనివార్యమవుతుంది. బంగారం కంటే ఈక్విటీ మార్కెట్ నిలకడగా ఉందన్న నమ్మకం కూడా బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపిస్తోంది. బంగారం రేట్లు తగ్గడానికి, తగ్గుతాయన్న నమ్మకం పెరగడానికి ప్రధానమైన పది కారణాలేంటో తెలుసుకుందాం..రీజన్ 1- 60% ర్యాలీ తర్వాత భారీ లాభాల బుకింగ్‌రీజన్ 2- ఓవర్‌బాట్ స్థాయికి చార్ట్ ఆధారిత అమ్మకాలు కూడా ఓ కారణంరీజన్ 3 %-% తగ్గాక చూసుకుందామని రిటైల్ కస్టమర్లు కొనుగోళ్లు వాయిదావేసుకోవడంరీజన్ 4 %-% 14, 18 క్యారెట్ ఆభరణాలకు జెన్ %g% అంటే..ఈ జనరేషన్ షిఫ్ట్ అవుతోందిరీజన్ 5 %-% ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు సడలింపుతో బులియెన్ మార్కెట్ ప్రభావితంరీజన్ 6 %-% ఈక్విటీ మార్కెట్లలో %ూఖూ%వైపు రిటైల్ ఇన్వెస్టర్లు ఆకర్షితులవుతున్నారురీజన్ 7 %-% భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. ఇది కూడా ఓ రీజన్‌రీజన్ 8 %-% పసిడి ధరల కరెక్షన్ సంకేతాల ప్రభావంతో మార్కెట్ మూడ్‌మారిందిరీజన్ 9- వెండి డౌన్ సైడ్ టార్గెట్ కూడా పసిడి ధరలపై ఎఫెక్ట్ చూపుతోందిరీజన్ 10 %-% ఫెడ్ పాలసీ రివర్సల్,

## మీ వాహనాలకు బీమా చేయించారా..? లేదంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు!

మనిషి జీవితం సాఫీగా సాగాలంటే, వ్యక్తిగత జీవిత బీమా, ఆరోగ్య బీమాతోపాటు వాహన బీమా చాలా ముఖ్యమైనది. గత రెండేళ్ళల్లో వాహనాల అమ్మకాలు బాగా పెరిగాయి. వాహనాలతోపాటు బీమా తప్పనిసరి. ఈ నేపథ్యంలో బీమా కంపెనీల నిబంధనలు, బీమా తీసుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన చాలా ముఖ్యం.మీ వాహనాలకు బీమా చేయించారా..? లేదంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు! మనిషి జీవితం సాఫీగా సాగాలంటే, వ్యక్తిగత జీవిత బీమా, ఆరోగ్య బీమాతోపాటు వాహన బీమా చాలా ముఖ్యమైనది. గత రెండేళ్ళల్లో వాహనాల అమ్మకాలు బాగా పెరిగాయి. వాహనాలతోపాటు బీమా తప్పనిసరి. ఈ నేపథ్యంలో బీమా కంపెనీల నిబంధనలు, బీమా తీసుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన చాలా ముఖ్యం.భారతదేశంలో సరుకుల రవాణా ఎక్కువగా రోడ్ల ద్వారానే జరుగుతుంది. కానీ ఇంకా చాలా ట్రక్కులు బీమా లేకుండా నడుస్తున్నాయి. ఒక అనుకోని ఘటన లేదా బ్రేక్‌డౌన్ జరిగినా, అది భారీ ఆర్థిక భారాన్ని కలిగించవచ్చు. ట్రక్ యజమాని విపరీత మరమ్మత్తుల ఖర్చులు, చట్టపరమైన ఫలితాలతో వ్యవహరించాల్సి ఉంటుంది. డ్రైవర్ అనుకోని వైద్య ఖర్చులు చెల్లించాల్సి వస్తుంది. ఒక్క రాత్రిలో జీవనాధారం కోల్పోవల్సి రావచ్చు. ఈ కనిపించని ఖర్చులు, బీమా తీసుకోకుండా కేవలం కొంత సొమ్ము ఆదా చేయడం కంటే చాలా ఎక్కువ. బీమా లేని ట్రక్కులు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో తెలుసుకుందాం.బీమా లేని ట్రక్ ప్రమాదం బారిన పడితే, అది ప్రమాదాలకే పరిమితం కావు. సంబంధిత వ్యక్తులందరికీ, దీర్ఘకాల ప్రభావాలు ఉంటాయి. ఒక్క ట్రక్ ప్రమాదం డ్రైవర్, వ్యాపారంపై ఎటువంటి సమస్యలు కలిగిస్తుందో చూడండి:ఊహించని ఖర్చులు: ట్రక్ నష్టం, మరమ్మత్తులు, వైద్య ఖర్చులు, వ్యక్తిగతంతోపాటు ప్రాపర్టీ నష్టాల కోసం అన్ని ఖర్చులు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఖర్చులు లక్షల రూపాయలకు చేరవచ్చు. చిన్న యజమానులు ఈ అకస్మాత్ ఆర్థిక భారానికి సిద్ధంగా ఉండరారు. దీని వల్ల అప్పులు, వ్యాపార ఒడిదుడుకులు ఏర్పడవచ్చు.చట్టపరమైన జరిమానాలు–శిక్షలు: బీమా లేకుండా నడపడం భారత మోటారు చట్టాల ప్రకారం నేరం.. ట్రక్ యజమానులు భారీ జరిమానాలు, డ్రైవింగ్ అనుమతుల రద్దు, తీవ్రమైన సందర్భాల్లో జైలుకు వెళ్లే అవకాశం ఎక్కువ. ఇవి ఆర్థిక నష్టం, వ్యాపార కార్యకలాపాల అంతరాయం కలిగిస్తాయి.థర్డ్ పార్టీ బాధ్యత: ఇతర డ్రైవర్లు లేదా పాదచారులకు జరిగే గాయాలు, ప్రాపర్టీ నష్టం వల్ల, థర్డ్ పార్టీ బాధ్యతను తప్పించలేరు. ట్రక్ బీమా లేకపోతే, బాధితులు ప్రత్యక్షంగా యజమానిపై కేసు దాఖలు చేయవచ్చు. దీని వల్ల ఎక్కువకాల న్యాయపరమైన చిక్కులు, భారీగా పరిహారాలు, భవిష్యత్తులో నమ్మకంలో నష్టం కలుగుతుంది.కార్గో–వ్యాపార నష్టం: బీమా లేని ట్రక్‌లో సరికొత్తగా రవాణా చేసే సరుకులు, అపఘాతం, చోరీ, లేదా ఇతర విధాలైన నష్టం నుండి రక్షణ పొందవు. కార్గో నష్టం క్లయింట్ నమ్మకాన్ని తగ్గిస్తుంది. ఒప్పంద ఉల్లంఘన లేదా జరిమానాల కారణమవుతుంది. దీని వల్ల భవిష్యత్తులో వ్యాపారం కోల్పోవడం లేదా స్థిరమైన భాగస్వాములతో అవకాశాలు తగ్గిపోవచ్చు.వ్యాపార నష్టం: ఒక్క బీమా లేని సంఘటన ట్రక్కింగ్ కంపెనీ నమ్మకాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. బీమా లేని లేదా ఆర్థికంగా నిర్దిష్టంగా కాదని కనిపించే ఆపరేటర్ల నుండి కస్టమర్లు దూరంగా ఉంటారు. దీని వల్ల వ్యాపార వృద్ధి, దీర్ఘకాల స్థిరత్వంపై ప్రభావం ఉంటుంది.ట్రక్ మరమ్మత్తు ఖర్చులు: భారీ ప్రమాదం జరిగితే, బాడీ, ఇంజిన్ నష్టం, కొన్నిసార్లు మొత్తం ట్రక్ మార్చాల్సి వస్తుంది. బీమా లేకుంటే, యజమాని ఈ ఖర్చులు సొంతంగా చెల్లించాలి.వైద్య ఖర్చులు: డ్రైవర్, సహాయకులు లేదా ఇతరులు గాయపడ్డారని, మీరు ఎక్కువ ఖర్చు చెల్లించాల్సి ఉంటుంది. ఆసుపత్రి, శస్త్రచికిత్స, రీహాబిలిటేషన్ వంటి ఖర్చులు కుటుంబానికి భారం అయ్యే అవకాశం ఉంది.న్యాయ ఖర్చులు: బీమా లేని ట్రక్ నడపడం చట్టవిరుద్ధం, దాంతో జరిమానాలు, అనుమతుల రద్దు లేదా కఠినమైన సందర్భాల్లో జైలు శిక్షలు. ఇవి ఆర్థిక ఒత్తిడిని పెంచుతాయి.థర్డ్ పార్టీ పరిహారాలు: ఇతర వాహనాల అపఘాతం లేదా పాదచారుల గాయాలకు పరిహారాలు ఇవ్వాలి. బీమా లేకపోతే, యజమానులు అన్ని కేసులను తాము పరిష్కరించాలి.టోయింగ్–రికవరీ ఫీజులు: రోడ్డు ప్రమాదం తర్వాత ట్రక్కులను రికవర్ చేయడం, టో అవ్ చేయడం, %తీశ్భీసంఱఅనవ% సహాయం అవసరం. బీమా లేకపోతే, ఖర్చులు భారీగా ఉంటాయి.సుదూర వాహనాలను రక్షించే కవరేజ్ రకాలుఃలాంగ్–హాల్ ట్రక్కులు గంటల తరబడి రోడ్లపై సురక్షితమైన సరుకులను రవాణా చేయవచ్చు. ఈ తరహా ట్రక్కులు ప్రమాదాలకు బలవంతం అవుతాయి. ప్రమాదాలు, చోరీ, బ్రేక్‌డౌన్, కార్గో నష్టం, అగ్ని, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టం ఉన్నా, బీమా కవర్ చేస్తుంది. ఉదాహరణకి, ట్రక్ హైవేలో ప్రమాదం జరిగినా, మరమ్మత్తులు లేదా కొత్త ట్రక్ కవరేజీతో పరిష్కారం ఉంటుంది.థర్డ్ పార్టీ బాధ్యత బీమా: భారత చట్టం ప్రకారం తప్పనిసరి. ఇతరులకు కలిగిన గాయాలు లేదా ప్రాపర్టీ నష్టం కవర్ చేస్తుంది. ట్రక్ ఇతర వాహనంతో ఢీ కొట్టిన సందర్భంలో ఈ ఖర్చులు బీమా కవర్ చేస్తుంది.కార్గో బీమా: రవాణా సమయంలో చోరీ, నష్టం, ప్రమాదం నుండి కవర్ చేస్తుంది. ఉదాహరణకి, ప్రమాదంలో పరిగణనీయమైన వస్తువులు లేదా తీపి వస్తువులు నష్టం అయితే, ట్రక్ ఆపరేటర్ ఆర్థిక రక్షణ పొందుతారు.పర్సనల్ ఆక్సిడెంట్ కవరేజ్: డ్రైవర్ లేదా సహాయకుడు గాయపడితే, మరణించినా ఆర్థిక పరిహారం లభిస్తుంది. ఉదాహరణకి, హైవే ప్రమాదంలో గాయపడ్డ డ్రైవర్ వైద్య, రీహాబిలిటేషన్ ఖర్చులు కవర్ అవుతాయి.రోడ్స్‌సైడ్ అసిస్టెన్స్: బ్రేక్‌డౌన్, టోయింగ్, స్థానంలో మరమ్మత్తు, ఇంధన సరఫరా కోసం. ఉదాహరణకి, రిమోట్ ప్రాంతంలో ట్రక్ బ్రేక్ అవుతే, టో, రిపేర్ ఖర్చులు




బీమా ద్వారా కవర్ అవుతాయి.మీ ఫ్లీట్‌కు సరైన బీమా ప్లాన్ ఎంచుకోవడం ఎలా?సరైన ట్రక్ బీమా కోసం, కింద విషయాలను పరిగణించాలి:ఆల్–ఇన్–వన్ కవరేజ్: అపఘాతం, చోరీ, ప్రకృతి నష్టం కవర్ చేసే కవరేజ్ వెతకండి. ఉదాహరణకి, ఫ్రీవేలో ట్రక్ దెబ్బతిన్నా, %ఎశీఎజూతీవష్ట్రవఅ–ంఱఅజవ% కవరేజ్ ఉంటే, మీరు తక్కువ ఖర్చులతో మరమ్మత్తులు చేయించవచ్చు.థర్డ్ పార్టీ బాధ్యత: చట్టపరంగా తప్పనిసరి. ఇతర వాహన నష్టం కవర్ అవ్వాలి.కార్గో కవరేజ్: కార్గో విలువ ట్రక్ కన్నా ఎక్కువ ఉంటే, దాని నష్టం కూడా కవర్ చేయాలి.పర్సనల్ ఆక్సిడెంట్ కవరేజ్: డ్రైవర్, సహాయకులను రక్షించండి. గాయాలైతే, వైద్య ఖర్చులు, ఆదాయ నష్టం కొంత పరిహారం వస్తుంది.రోడ్స్‌సైడ్ అసిస్టెన్స్: పొడవైన ప్రయాణంలో బ్రేక్‌డౌన్ వస్తే, ఫ్రీ టో, మరమ్మత్తు ఉంటాయి.హైవే ప్రమాదాల నుండి ట్రక్ యజమానులను బీమా ఎలా రక్షిస్తుంది?మీ వాణిజ్య వాహన బీమా కేవలం చట్టపరమైన బాధ్యతలను మాత్రమే రక్షించదు. ఇది మీ ఆర్థిక స్థితిని కాపాడుతుంది, నమ్మకాన్ని పెంచుతుంది. వ్యాపార కొనసాగింపును సాధ్యం చేస్తుంది. ప్రతి ట్రక్కింగ్ వ్యాపారానికి అత్యవసరమైన పూర్తి కవరేజ్ ఇచ్చే దీర్ఘకాలిక లాభాలు ఇవి:ఆర్థిక రక్షణ: అనుకోని ఖర్చుల నుండి వ్యాపారాన్ని రక్షిస్తుంది.నియంత్రణ అనుగుణత: బీమా లేని ట్రక్కుల కంటే, క్రమపద్ధతిగా ఉన్నవి చట్టపరంగా తక్కువ ప్రమాదంతో ఉంటాయి.వ్యాపార కొనసాగింపు: వాహనం, కార్గో, వ్యక్తుల బీమా ఉంటే, ప్రమాదం వల్ల వ్యాపారం ప్రభావితం కాకుండా ఉంటుంది.కస్టమర్ నమ్మకం: బీమా ఉన్న ఆపరేటర్లు నమ్మకాన్ని పెంచుతారు. భవిష్యత్తు వ్యాపారం అవకాశాలు పొందుతారు.శాంతి: యజమానులు ఆర్థిక నష్టాల గురించి ఆందోళన లేకుండా వ్యాపారంపై దృష్టి పెట్టవచ్చు. బీమా లేని వాహనాలు చిన్న ఖర్చు చూపినట్లు కనిపించవచ్చు, కానీ దీర్ఘకాలంలో వ్యాపారాన్ని నాశనం చేస్తాయి. ఆర్థిక పరిస్థితిని దెబ్బతీయగలవు, నమ్మకాన్ని కోల్పోతారు. చట్టపరమైన బాధ్యత, థర్డ్ పార్టీ పరిహారాలు, ఇతర ఖర్చులు, తక్షణ ఆదా కన్నా ఎక్కువ ఖర్చును కలిగిస్తాయి. పూర్తి బీమా తీసుకోవడం కేవలం భద్రతే కాక, శాంతి, ఆర్థిక భద్రత, వ్యాపార వృద్ధికి పెట్టుబడి. భారత రోడ్లపై ట్రక్కింగ్ వ్యాపారాల కోసం, సరైన బీమా తీసుకోవడం అంటే అన్ని ప్రమాదాల నుండి రక్షణ పొందడమే..!

## మరో అరుదైన ఘనత సాధించిన సంస్థ.. 250 మెగావాట్ల ప్లాంట్ సొంతం!

మేఘా ఇంజినీరింగ్ సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సాధించింది. తమిళనాడులో నెవేలి వద్ద 250 మెగావాట్ల లిగ్నైట్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (%వీజు×ూ%) కొనుగోలు చేసింది. అబుదాబి కేంద్రంగా ఉన్న సంస్థ నుంచి వందశాతం వాటాను కొనుగోలు చేసినట్లు ఎంఈఐఎల్ ప్రకటించింది. మేఘా ఇంజినీరింగ్ సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సాధించింది. తమిళనాడులో నెవేలి వద్ద 250 మెగావాట్ల లిగ్నైట్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (%వీజు×ూ%) కొనుగోలు చేసింది. అబుదాబి కేంద్రంగా ఉన్న సంస్థ నుంచి వందశాతం వాటాను కొనుగోలు చేసినట్లు ఎంఈఐఎల్ గురువారం (అక్టోబర్ 30) ప్రకటించింది. ఎంఈఐఎల్ అనుబంధ సంస్థ ఎంఈఐఎల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ (%వీజు×ూ%) తమిళనాడులోని నేవేలిలో ఉన్న టిఏక్యూఏ నెవేలి పవర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (%ూూూ% నెవేలి) సంస్థను అబుదాబీ నేషనల్ ఎనర్జీ కంపెనీ పిజెఎస్‌సినుంచి 100 శాతం వాటాను స్వాధీనం చేసుకుంది.ఈ స్వాధీన ప్రక్రియ ఎంఈఐఎల్ గ్రూప్ వ్యూహాత్మక పరిణామంగా చెప్పవచ్చు. ఒక పెద్ద ఈపీసి కాంట్రాక్టర్ నుంచి అంతర్గతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, యాజమాన్యం, నిర్వహణలో నిమగ్నమైన సమగ్ర ఇన్‌ఫ్రా డెవలపర్‌గా మారే దిశలో కీలకమైన అడుగు పడింది. టిఏక్యూఏ నెవేలి 250 మెగావాట్ల సామర్థ్యం కలిగిన లిగ్నైట్ ఆధారిత విద్యుత్ కేంద్రాన్ని తమిళనాడులోని నేవేలీ ప్రాంతంలో నిర్వహిస్తోంది. ఈ విద్యుత్ కేంద్రానికి ఆ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థతో దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఉంది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నిరంతర, నమ్మదగిన విద్యుత్ సరఫరా అందించడంలో ఈ యూనిట్ రికార్డు నెలకొల్పింది.ప్రస్తుతం ఇంధన రంగంలో 5.2 గిగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎంఈఐఎల్ కలిగి ఉంది. తమిళనాడు ప్లాంట్ కొనుగోలు ద్వారా ఈ రంగంలో తన స్థానాన్ని సంస్థ మరింత బలపరుచుకుంటోంది. అలాగే, దేశంలో విద్యుత్ అవసరాలను తీర్చడంతోపాటు స్థిరమైన, భారీ స్థాయిలో పనిచేసే ఉత్పత్తి ఆస్తుల పోర్ట్‌ఫోలియోను నిర్మించే లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోంది. టిఏక్యూఏ నేవేలీని తన ప్రస్తుత విద్యుత్ ఉత్పత్తి ఆపరేషన్లలో సులభంగా సమన్వయం చేయడాన్ని ఎంఈఐఎల్ ఎనర్జీ ప్రాధాన్యంగా తీసుకుంటోంది. దీని ద్వారా ఆపరేషనల్ ఎక్సలెన్స్, సమర్థవంతమైన ఆస్తి నిర్వహణ తదితరాలకు సంస్థ కట్టుబడింది.ఈ సందర్భంగా ఎంఈఐఎల్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సలిల్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ.. నాణ్యత గల విద్యుత్ ఉత్పత్తి ఆస్తులను స్వాధీనం చేసుకోవడంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తోందన్నారు. ఈపీసీ రంగంలో అత్యుత్తమ నైపుణ్యాన్ని మౌలిక సదుపాయాల యాజమాన్యంతో కలిపి వ్యూహాత్మక మార్పు సాధించడానికి ఈ కొనుగోలు తోడ్పడుతుందని సలిల్ కుమార్ తెలిపారు. ప్రధాన దృష్టి, దేశీయ ఇంధన భద్రతను పెంపొందించే, నమ్మదగిన విద్యుత్ సరఫరా అందించే, భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధికి మద్దతు ఇచ్చే వ్యూహాత్మక పెట్టుబడులపై కొనసాగుతుందని తెలిపారు. థర్మల్, హైడ్రో, పునరుత్పాదక శక్తి రంగాలను సమన్వయం చేసే సమతులిత, స్థిరమైన విద్యుత్ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. టిఏక్యూఏ నెవేలి స్వాధీనం ఆర్గానిక్, ఇనార్గానిక్ వృద్ధి వ్యూహాలకు అనుగుణంగా ఉందన్నారు. భారత విద్యుత్ రంగంపై ఉన్న విశ్వాసాన్ని ఇది ప్రతిబింబిస్తోంది అని అన్నారు. ఎంఈఐఎల్ ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి, చమురు, సహజ వాయువు, పునరుత్పాదక శక్తి, మౌళిక సదుపాయాలు, తయారీ, నీటి నిర్వహణ తదితర రంగాల్లో గణనీయమైన పెట్టుబడులు పెట్టింది. భవిష్యత్తులో భారత ఇంధన స్వావలంబన, ఆర్థిక స్థిరత్వంకు తోడ్పడే అవకాశాలను పరిశీలించి ముందుకు సాగుతోంది.మరో అరుదైన ఘనత సాధించిన %వీజు×ూ% సంస్థ.. 250 మెగావాట్ల ప్లాంట్ సొంతం!మేఘా ఇంజినీరింగ్ సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సాధించింది. తమిళనాడులో నెవేలి వద్ద 250 మెగావాట్ల లిగ్నైట్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (%వీజు×ూ%) కొనుగోలు చేసింది. అబుదాబి కేంద్రంగా ఉన్న సంస్థ నుంచి వందశాతం వాటాను కొనుగోలు చేసినట్లు ఎంఈఐఎల్ ప్రకటించింది.మరో అరుదైన ఘనత సాధించిన %వీజు×ూ% సంస్థ.. 250 మెగావాట్ల ప్లాంట్ సొంతం!మేఘా ఇంజినీరింగ్ సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సాధించింది. తమిళనాడులో నెవేలి వద్ద 250 మెగావాట్ల లిగ్నైట్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (%వీజు×ూ%) కొనుగోలు చేసింది. అబుదాబి కేంద్రంగా ఉన్న సంస్థ నుంచి వందశాతం వాటాను కొనుగోలు చేసినట్లు ఎంఈఐఎల్ గురువారం (అక్టోబర్ 30) ప్రకటించింది. ఎంఈఐఎల్ అనుబంధ సంస్థ ఎంఈఐఎల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ (%వీజు×ూ%) తమిళనాడులోని నేవేలిలో ఉన్న టిఏక్యూఏ నెవేలి పవర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (%ూూూ% నెవేలి) సంస్థను అబుదాబీ నేషనల్ ఎనర్జీ కంపెనీ పిజెఎస్‌సినుంచి 100 శాతం వాటాను స్వాధీనం చేసుకుంది.ఈ స్వాధీన ప్రక్రియ ఎంఈఐఎల్ గ్రూప్ వ్యూహాత్మక పరిణామంగా చెప్పవచ్చు. ఒక పెద్ద ఈపీసి కాంట్రాక్టర్ నుంచి అంతర్గతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, యాజమాన్యం, నిర్వహణలో నిమగ్నమైన సమగ్ర ఇన్‌ఫ్రా డెవలపర్‌గా మారే దిశలో కీలకమైన అడుగు పడింది. టిఏక్యూఏ నెవేలి 250 మెగావాట్ల సామర్థ్యం కలిగిన లిగ్నైట్ ఆధారిత విద్యుత్ కేంద్రాన్ని తమిళనాడులోని నేవేలీ ప్రాంతంలో నిర్వహిస్తోంది. ఈ విద్యుత్ కేంద్రానికి ఆ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థతో దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఉంది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నిరంతర, నమ్మదగిన విద్యుత్ సరఫరా అందించడంలో ఈ యూనిట్ రికార్డు నెలకొల్పింది.ప్రస్తుతం ఇంధన రంగంలో 5.2 గిగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎంఈఐఎల్ కలిగి ఉంది. తమిళనాడు ప్లాంట్ కొనుగోలు ద్వారా ఈ రంగంలో తన స్థానాన్ని సంస్థ మరింత బలపరుచుకుంటోంది. అలాగే, దేశంలో విద్యుత్ అవసరాలను తీర్చడంతోపాటు స్థిరమైన, భారీ స్థాయిలో పనిచేసే ఉత్పత్తి ఆస్తుల పోర్ట్‌ఫోలియోను నిర్మించే లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోంది. టిఏక్యూఏ నేవేలీని తన ప్రస్తుత విద్యుత్ ఉత్పత్తి ఆపరేషన్లలో సులభంగా సమన్వయం చేయడాన్ని ఎంఈఐఎల్ ఎనర్జీ ప్రాధాన్యంగా తీసుకుంటోంది. దీని ద్వారా ఆపరేషనల్ ఎక్సలెన్స్, సమర్థవంతమైన ఆస్తి నిర్వహణ తదితరాలకు సంస్థ కట్టుబడింది. ఈ సందర్భంగా ఎంఈఐఎల్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సలిల్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ.. నాణ్యత గల విద్యుత్ ఉత్పత్తి ఆస్తులను స్వాధీనం చేసుకోవడంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తోందన్నారు. ఈపీసీ రంగంలో అత్యుత్తమ నైపుణ్యాన్ని మౌలిక సదుపాయాల యాజమాన్యంతో కలిపి వ్యూహాత్మక మార్పు సాధించడానికి ఈ కొనుగోలు తోడ్పడుతుందని సలిల్ కుమార్ తెలిపారు. ప్రధాన దృష్టి, దేశీయ ఇంధన భద్రతను పెంపొందించే, నమ్మదగిన విద్యుత్ సరఫరా అందించే, భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధికి మద్దతు ఇచ్చే వ్యూహాత్మక పెట్టుబడులపై కొనసాగుతుందని తెలిపారు. థర్మల్, హైడ్రో, పునరుత్పాదక శక్తి రంగాలను సమన్వయం చేసే సమతులిత, స్థిరమైన విద్యుత్ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. టిఏక్యూఏ నెవేలి స్వాధీనం ఆర్గానిక్, ఇనార్గానిక్ వృద్ధి వ్యూహాలకు అనుగుణంగా ఉందన్నారు. భారత విద్యుత్ రంగంపై ఉన్న విశ్వాసాన్ని ఇది ప్రతిబింబిస్తోంది అని అన్నారు.ఎంఈఐఎల్ ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి, చమురు, సహజ వాయువు, పునరుత్పాదక శక్తి, మౌళిక సదుపాయాలు, తయారీ, నీటి నిర్వహణ తదితర రంగాల్లో గణనీయమైన పెట్టుబడులు పెట్టింది. భవిష్యత్తులో భారత ఇంధన స్వావలంబన, ఆర్థిక స్థిరత్వంకు తోడ్పడే




అవకాశాలను పరిశీలించి ముందుకు సాగుతోంది.మరో అరుదైన ఘనత సాధించిన %వీజు×ూ% సంస్థ.. 250 మెగావాట్ల ప్లాంట్ సొంతం!మేఘా ఇంజినీరింగ్ సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సాధించింది. తమిళనాడులో నెవేలి వద్ద 250 మెగావాట్ల లిగ్నైట్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (%వీజు×ూ%) కొనుగోలు చేసింది. అబుదాబి కేంద్రంగా ఉన్న సంస్థ నుంచి వందశాతం వాటాను కొనుగోలు చేసినట్లు ఎంఈఐఎల్ ప్రకటించింది.మరో అరుదైన ఘనత సాధించిన %వీజు×ూ% సంస్థ.. 250 మెగావాట్ల ప్లాంట్ సొంతం!మేఘా ఇంజినీరింగ్ సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సాధించింది. తమిళనాడులో నెవేలి వద్ద 250 మెగావాట్ల లిగ్నైట్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (%వీజు×ూ%) కొనుగోలు చేసింది. అబుదాబి కేంద్రంగా ఉన్న సంస్థ నుంచి వందశాతం వాటాను కొనుగోలు చేసినట్లు ఎంఈఐఎల్ గురువారం (అక్టోబర్ 30) ప్రకటించింది. ఎంఈఐఎల్ అనుబంధ సంస్థ ఎంఈఐఎల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ (%వీజు×ూ%) తమిళనాడులోని నేవేలిలో ఉన్న టిఏక్యూఏ నెవేలి పవర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (%ూూూ% నెవేలి) సంస్థను అబుదాబీ నేషనల్ ఎనర్జీ కంపెనీ పిజెఎస్‌సినుంచి 100 శాతం వాటాను స్వాధీనం చేసుకుంది.ఈ స్వాధీన ప్రక్రియ ఎంఈఐఎల్ గ్రూప్ వ్యూహాత్మక పరిణామంగా చెప్పవచ్చు. ఒక పెద్ద ఈపీసి కాంట్రాక్టర్ నుంచి అంతర్గతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, యాజమాన్యం, నిర్వహణలో నిమగ్నమైన సమగ్ర ఇన్‌ఫ్రా డెవలపర్‌గా మారే దిశలో కీలకమైన అడుగు పడింది. టిఏక్యూఏ నెవేలి 250 మెగావాట్ల సామర్థ్యం కలిగిన లిగ్నైట్ ఆధారిత విద్యుత్ కేంద్రాన్ని తమిళనాడులోని నేవేలీ ప్రాంతంలో నిర్వహిస్తోంది. ఈ విద్యుత్ కేంద్రానికి ఆ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థతో దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఉంది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నిరంతర, నమ్మదగిన విద్యుత్ సరఫరా అందించడంలో ఈ యూనిట్ రికార్డు నెలకొల్పింది. ప్రస్తుతం ఇంధన రంగంలో 5.2 గిగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎంఈఐఎల్ కలిగి ఉంది.

తమిళనాడు ప్లాంట్ కొనుగోలు ద్వారా ఈ రంగంలో తన స్థానాన్ని సంస్థ మరింత బలపరుచుకుంటోంది. అలాగే, దేశంలో విద్యుత్ అవసరాలను తీర్చడంతోపాటు స్థిరమైన, భారీ స్థాయిలో పనిచేసే ఉత్పత్తి ఆస్తుల పోర్ట్‌ఫోలియోను నిర్మించే లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోంది. టిఏక్యూఏ నేవేలీని తన ప్రస్తుత విద్యుత్ ఉత్పత్తి ఆపరేషన్లలో సులభంగా సమన్వయం చేయడాన్ని ఎంఈఐఎల్ ఎనర్జీ ప్రాధాన్యంగా తీసుకుంటోంది. దీని ద్వారా ఆపరేషనల్ ఎక్సలెన్స్, సమర్థవంతమైన ఆస్తి నిర్వహణ తదితరాలకు సంస్థ కట్టుబడింది. ఈ సందర్భంగా ఎంఈఐఎల్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సలిల్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ.. నాణ్యత గల విద్యుత్ ఉత్పత్తి ఆస్తులను స్వాధీనం చేసుకోవడంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తోందన్నారు. ఈపీసీ రంగంలో అత్యుత్తమ నైపుణ్యాన్ని మౌలిక సదుపాయాల యాజమాన్యంతో కలిపి వ్యూహాత్మక మార్పు సాధించడానికి ఈ కొనుగోలు తోడ్పడుతుందని సలిల్ కుమార్ తెలిపారు. ప్రధాన దృష్టి,

## రూ.6999లకే మోటో
# జీ 05 స్మార్ట్ ఫోన్ ఇవీ స్పెషికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటో జీ05 ఫోన్‌ను భారత్ మార్కెట్లో మంగళవారం ఆవిష్కరించింది. మీడియాటెక్ హెలియో జీ68 ఎస్వోసీ ప్రాసెసర్ ఉంటుది. 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. 50 -మెగా పిక్సెల్స్ మెయిన్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ చేయడానికి 8- మెగాపిక్సెల్ కెమెరా ఉంటుంది. మోటో జీ05 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,999లకు సొంతం చేసుకోవచ్చు. ఫ్లిప్‌కార్ట్, మోటరోలాఇండియా. వెబ్ సైట్ ద్వారా సొంతం చేసుకోవచ్చు. ఈ నెల 13 నుంచి ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి. ఫారెస్ట్ గ్రీన్, ఫ్లమ్ రెడ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. రిలయన్స్ జియో యూజర్లు కొనుగోలు చేస్తే రూ.2,000 క్యాష్ బ్యాక్, రూ.3000 వరకూ అదనపు ఓచర్ బెనిఫిట్లు, జియో యూజర్లు రూ.449 ప్రీపెయిడ్ ప్లాన్ పొందొచ్చు. మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్ ఉంటాయి. మీడియాటెక్ హెలియో జీ81 ఎక్స్‌ట్రీమ్ ఎస్వోసీపై పని చేస్తుంది. వర్చువల్ ర్యామ్ మరో 12 జీబీ పొడిగించుకోవచ్చు. కానీ ఫోన్ స్టోరేజీ మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు.ఆండ్రాయిడ్ 15 బేస్డ్ హెల్లో యూఐ స్కిన్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్‌తోపాటు 6.67 అంగుళాల హెచ్‌డీం (720ఐ1612 పిక్సెల్స్) ఎల్‌సీడీ స్క్రిన్ ఉంటుంది. 50- మెగా పిక్సెల్ మెయిన్ రేర్ కెమెరా విత్ క్వాడ్ పిక్సెల్ టెక్నాలజీ, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. మోటో జీ05 ఫోన్ 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ద్యుయల్ 4జీ ఎల్‌టీఈ, బ్లూటూత్ 5.0, ఎఫ్ఎం రేడియో, జీపీఎస్, ఏ-జీపీఎస్,గ్లోనాస్ గెలీలియో, వై-ఫై, 3.5ఎంఎం ఆడియో జాక్స్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ ఉంటుంది. సెక్యూరిటీకోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటాయి.

# ఇక వెండి ఆభరణాలపై కూడా హాల్‌మార్కింగ్!

### ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న కేంద్రం



వెండిపై కూడా హాల్‌మార్కింగ్‌కు సిద్ధమవుతున్నది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే బంగారు, ఆభరణాలపై హాల్‌మార్కింగ్ విజయవంతంగా పూర్తికావడంతో కన్స్యూమర్ల నుంచి వస్తున్న డిమాండ్‌తో వెండితోపాటు వెండి కళాఖండాలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీంతో వీటిపై కూడా హాల్‌మార్కింగ్‌ను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) అమలు చేయాలని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోష్ సూచించారు. వినియోగదారుల నుంచి డిమాండ్ అధికంగా వస్తున్నదని, దీనిని వెంటనే అమలులోకి తేవాలని 78వ బీఐఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఈ దిశగా పనులు ప్రారంభమయ్యాయని, బీఐఎస్ ద్వారా వాటాదారులతో సంప్రదింపులు, సాధ్యాసాధ్యాలపై పరిశీలించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి వ్యాఖ్యానించారు. వెండిపై హాల్‌మార్కింగ్‌పై వాటాదారుల నుంచి, అటు కన్స్యూమర్, ఆర్నమెంట్ డీలర్ల నుంచి సమాచారాన్ని సేకరించాలని బీఐఎస్‌కు మంత్రి సూచించారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న ఆభరణాల్లో 90 శాతం హాల్‌మార్కింగ్ కలిగినవని, 44.28 కోట్ల బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్‌తో తయారైనవి అమ్ముడయ్యాయని మంత్రి చెప్పారు. దీనిపై బీఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో వెండిపై హాల్‌మార్కింగ్‌ను అమలులోకి తేవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. వెండి నాణ్యతను గుర్తించే విధానంపై ఇప్పటికే పలుదఫాలుగా చర్చలు జరిపినట్లు, ఆరు డిజిట్ అల్ఫాన్యూమెరిక్ కోడ్ కలిగిన నంబర్‌ను ప్రింటింగ్ వేసి ఇవ్వనున్నట్లు చెప్పారు. జూన్ 2021లో ప్రవేశపెట్టిన గోల్డ్ హాల్‌మార్కింగ్ విజయవంతంగా అమలు చేయబడుతున్నదని, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 361 జిల్లాలను కవర్ చేయగలిగామన్నారు.

# మారుతి కార్లపై 2 లక్షల రాయితీ




### ఫ్రాంక్స్, బాలెనో, జిమ్నీ, విటారాలపై ఈ డిస్కౌంట్లు

కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ కొనుగోలుదారులకు శుభవార్తను అందించింది. ఒకవైపు ధరలు పెంచుతూనే మరోవైపు ఎంపిక చేసిన మాడళ్లపై ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. నూతన సంవత్సరంలో నెక్సా షోరూంలో పలు మాడళ్లను కొనుగోలు చేసిన వారికి రూ.2.5 లక్షల వరకు రాయితీ పొందవచ్చునని సూచించింది. ప్రీమియం వాహనాలను విక్రయించడానికి ఈ ప్రత్యేక షోరూంలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వీటిలో ఫ్రాంక్స్, బాలెనో, జిమ్నీ, విటారా మాడళ్లు ఉన్నాయి. వీటి వివరాలు..

**ఎక్స్‌ఎల్6పై రూ.50 వేల రాయితీ**

ప్రీమియం మల్టీపర్పస్ వాహనమైన ఎక్స్‌ఎల్6ని రూ.50 వేల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంట్లో స్క్రాపింగ్ బోనస్ కింద రూ.25 వేలు, ఎక్స్చేంజ్ బోనస్ కింద రూ.20 వేలు ఇస్తున్నది. ఈ ఆఫర్లు పెట్రోల్, సీఎన్‌జీ మాడళ్లకు మాత్రమే వర్తించనున్నదని, డీజిల్ వాహనానికి వర్తించని స్పష్టంచేసింది.

**బాలెనోపై 90 వేల డిస్కౌంట్**

బాలెనో కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి సంస్థ ఏకంగా ఈ వాహనంపై రూ.90 వేల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నది. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.40 వేలు, ఇతర రాయితీల కింద మరో రూ.20 వేలు అందిస్తున్నది. అలాగే ఎక్స్చేంజ్ బోనస్ కింద రూ.15 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.20 వేలు ఇస్తున్నది.

**ఇగ్నిస్‌పై 90 వేలు..**

ఇగ్నిస్ మాడల్‌పై రూ.75 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.45 వేలు, ఎక్స్చేంజ్ బోనస్ కింద రూ.15 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.30 వేలు, కార్పొరేట్ రాయితీ కింద మరో రూ.2,100 రాయితీ ఇస్తున్నది.

**గ్రాండ్ విటారాపై 1.18 లక్షలు**

గ్రాండ్ విటారాపై రూ.1.18 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నది సంస్థ. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.65 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.50 వేలు, కార్పొరేట్ బోనస్ కింద మరో రూ.3,100 ఇస్తున్నది.

**జిమ్నీపై రూ.1.9 లక్షలు**

జిమ్నీ మాడల్‌పై రూ.1.9 లక్షల వరకు తగ్గింపు ధరతో మారుతి విక్రయిస్తున్నది.

**ఇన్విక్టోపై రూ.2.15 లక్షలు రాయితీ**

మారుతి మాడళ్లలో అత్యధికంగా ఇన్విక్టో మాడల్‌పై రూ. 2.15 లక్షల వరకు రాయితీ ఇస్తున్నది. దీంట్లో ఎక్స్చేంజ్ బోనస్ కింద లక్ష రూపాయలు డిస్కౌంట్ కల్పించిన సంస్థ..స్క్రాపింగ్ బోనస్ కింద మరో లక్ష రూపాయలు రాయితీ కల్పిస్తున్నది.

# నష్టాలకు బ్రేక్.. స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఎంహెచ్‌పీవీ వైరస్ నేపథ్యంలో నిన్న భారీ నష్టపోయిన సూచీలు మంగళవారం కోలుకున్నాయి. వైరస్‌తో ఎలాంటి ఆందోళనలు పడాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు సూచించిన వేళ.. మార్కెట్లు కాస్త కోలుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 78,019.80 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ప్రారంభంలోనే 422 పాయింట్లకుపైగా పెరిగింది. ఆ తర్వాత చివరి వరకు మార్కెట్లు లాభాల్లో ట్రేడయ్యాయి. ఇంట్రాడేలో 77,925.09 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 78,452.74 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 234.12 పాయింట్ల లాభంతో 78,199.11 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 91.85 పెరిగి.. 23,707.90 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,527 షేర్లు పెరగ్గా.. మరో 1,286 షేర్లు తగ్గుముఖం పట్టాయి. నిఫ్టీలో ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ఐషర్ మోటార్స్, హీరో మోటోకార్ప్, ట్రెంట్ నష్టపోయాయి. సెక్టార్లలో ఐటి మినహా, ఆయిల్, గ్యాస్, రియాల్టీ, ఎనర్జీ, బ్యాంక్, మెటల్, ఫార్మా సూచీలు 0.5 నుంచి ఒకశాతం వరకు లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం, బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.7 శాతం వరకు పెరిగాయి..

# 80 వేల దిగువకు పుత్తడి



బంగారం ధరలు శాంతించాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర 80 వేల దిగువకు పడిపోయింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర సోమవారం ఒకేరోజు రూ.700 తగ్గి రూ.79 వేలకు తగ్గినట్లు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. కానీ, వెండి మాత్రం రూ.300 పెరిగి రూ.90,700గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర స్వల్పంగా పెరిగి 2,659.60 డాలర్లకు చేరుకోగా, వెండి 30 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

### భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు
### సెన్సెక్స్ 1,258, నిఫ్టీ 388 పాయింట్ల పతనం

# మార్కెట్లను ముంచిన వైరస్

దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. దేశంలో హెచ్ఎంపీవీ కేసులు నమోదుకావడంతో సూచీలు అమ్మకాలు ఒత్తిడికి గురయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో కార్పొరేట్లు నిరుత్సాహక ఆర్థిక ఫలితాలు ప్రకటించే అవకాశాలుండటంతోపాటు ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన బలహీన సంకేతాలకు తోడు, విదేశీ మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపడం సూచీల పతనానికి ఆజ్యంపోశాయి. వరుసగా రెండోరోజు 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 78 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. ఇంట్రాడేలో 1,441 పాయింట్లు నష్టపోయి 77,781 పాయింట్ల వద్దకు చేరుకున్న సూచీ చివరకు ఇదే ట్రెండ్‌ను కొనసాగించింది. మార్కెట్ ముగిసే సమయానికి 1,258.12 పాయింట్లు లేదా 1.59 శాతం నష్టపోయి 77,964.99 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ కూడా 24 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. చివరకు 388.70 పాయింట్లు లేదా 1.62 శాతం నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది.

**తొలిరోజే స్టాండర్డ్ గ్లాస్ జోరు**

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ ఐపీవో తొలిరోజే మదుపరుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రారంభించిన నిమిషాల్లోనే కంపెనీ షేర్లు అమ్ముడైపోగా, తొలిరోజు 13.32 రెట్లు అధికంగా బిడ్డింగ్ దాఖలయ్యాయి. ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో 2,08,29,567 షేర్లను అమ్మకానికి పెట్టగా, వీటికి 27,75,00,862 షేర్ల బిడ్డింగ్ దాఖల్యయాయి.

టాటా స్టీల్, ఎన్‌టీపీసీ, కొటక్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, అదానీపోర్ట్స్‌లు మూడు శాతానికి పైగా నష్టపోయాయి.

వీటితోపాటు జొమాటో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐటీసీ, రిలయన్స్,



మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నెస్లె, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, టాటామోటర్స్, మారుతి, ఎల్‌అండ్‌టీ, హెచ్‌యూఎల్, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, టీసీఎస్, ఐసీఐసీఐ, ఇన్ఫోసిస్‌లు నష్టపోయాయి.

కేవలం టైటాన్, హెచ్‌సీఎల్‌టెక్నాలజీ షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి.

3,474 సూచీలు నష్టపోగా, 656 సూచీలు లాభాల్లో ముగిశాయి. కేవలం 114 షేర్లు యథాతథంగా ట్రేడయ్యాయి.

బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 3.17 శాతం, మిడ్‌క్యాప్ 2.44 శాతం నష్టపోయాయి.

రంగాలవారీగా చూస్తే యుటిలిటీ అత్యధికంగా 4.16 శాతం నష్టపోగా, పవర్ 3.73 శాతం, సర్వీసెస్ 3.45 శాతం, మెటల్ 3.15 శాతం, ఆయిల్‌అండ్‌గ్యాస్ 3.15 శాతం, ఎనర్జీ 3.03 శాతం, ఇండస్ట్రీయల్స్ 2.97 శాతం, కమోడిటీస్ 2.74 శాతం చొప్పున పతనం చెందాయి.

ఎఫ్ఐఐలు రూ.2,575 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

పతనానికి కారణాలు ఇవే..

హ్యూమన్ మెటానియా వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదు కావడం

దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్ఐఐల అమ్మకాల కొనసాగుతుండటం.

ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన బలహీన సంకేతాలు

మూడో త్రైమాసికంలో కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు

**11 లక్షల కోట్ల సంపద ఆవిరి**

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో మదుపరులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. గత కొన్ని రోజులుగా లాభాలతో కళకళలాడిన మదుపరుల్లో ఉత్సాహం వైరస్ దెబ్బకు ఆవిరైపోయింది. దీంతో అమ్మకాల బటన్ నొక్కడంతో సోమవారం ఒకేరోజు 10 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. సూచీల భారీనష్టంతో బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.10,98,723.54 కోట్లు కరిగిపోయి రూ.4,38,79,406.58 కోట్లు(5.11 ట్రిలియన్ డాలర్లు) పడిపోయింది.


# ఆర్బీఐ చేతికి 8 టన్నుల గోల్డ్



వివిధ దేశాల్లోని కేంద్రబ్యాంకులు వ్యూహాత్మకంగా పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయి. గతేడాది నవంబర్ నెలలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లు 53 టన్నుల గోల్డ్‌ను కొనుగోలు చేశాయి. దీంట్లో రిజర్వుబ్యాంక్ 8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజాగా వెల్లడించింది. యుద్ధాలు, అధిక ద్రవ్యోల్బణం, ఇతర సవాళ్లను అధిగమించడానికి ఆయా సెంట్రల్ బ్యాంకులను పసిడి నిల్వలను పెంచుకోవడానికి అధికప్రాధాన్యతనిస్తున్నాయి.

# వెయ్యి కోట్లతో చిప్‌ల తయారీ కేంద్రం

### రాష్ట్రంలో ఏర్పాటుచేయడానికి ముందుకొచ్చిన పీటీడబ్ల్యూ



సెమీకండక్టర్ పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, ఆటోమేషన్ పరికరాల తయారీ సంస్థ పీటీడబ్ల్యూ..హైదరాబాద్‌లో రూ.1,000 కోట్ల పెట్టుబడితో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయతలపెట్టిన ఉత్పాదక కేంద్రం మొదటి దశకు తాము సిద్ధంగా ఉన్నట్లు పీటీడబ్ల్యూ ఆసియా విభాగ ఎండీ టార్ స్టెన్ సెయ్ ఫ్రైడ్ పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏర్పాటునకు సంబంధించి సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేకంగా సమావేశమై వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సెమీ కండక్టర్(చిప్)ల తయారీ, దాని అనుబంధ పరిశ్రమలకు అనుకూల వాతావరణం హైదరాబాద్‌లో ఉన్నదని వెల్లడించారు. పరిశ్రమ ఏర్పాటు చేసే పక్షంలో ప్రభుత్వ విధానాల ప్రకారం రాయితీలు, ప్రోత్సాహకాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఇకడ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు కొదవ లేదని, సరైన ప్రతిపాదనలతో వస్తే తమ ఆహ్వానం ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సంస్థ స్థానిక భాగస్వామి బార్ ట్రానిక్స్ ఎండీ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హంగామా..ఆర్భాటం లేని తెలుగు హీరోయిన్!



హీరోయిన్లు అయ్యారంటే? వాళ్ల బ్యాక్ గ్రౌండ్ స్ట్రాంగ్ గానే ఉంటుంది. ఆ మాత్రం సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి రారుబిజినెస్ మెన్ కుమార్తెలు..ఆర్మీ ఆఫీసర్ల కూతుళ్లు..రాజకీయ నాయకుల కూతుళ్లు కనిపిస్తుంటారు. దాదాపు అంతా హైఫై ఫ్యామిలీ నుంచి వచ్చిన వారే ఉంటారు. వారి కెరీర్ ఎలా ఉండాలి? అన్నది స్కూల్ డేస్ లోనే డిసైడ్ అయిపోతుంది. అందుకు తగ్గట్టు ప్రణాళిక సిద్ధం చేసుకుని తాము అనుకున్న రంగంవైపు వెళ్తుంటారు.అలాంటి కుటుంబాల నుంచి వచ్చిన వారంతా దాదాపు గోల్డ్ స్పూన్ అన్నట్లే ఉంటారు. చిన్నప్పటి నుంచి కష్టాలనేవి లేకుండా పెరుగుతారు.

**శ్రీలీల వాళ్లకి భిన్నంగా:**

కార్పోరేట్ స్కూల్స్..కాలేజీల్లో చదువులు ముగిస్తారు. అటుపై మోడలింగ్, యాడ్స్ అంటూ మెల్లగా సినిమాల్లోకి వస్తారు. నటిగా సక్సెస్ అవుతారా? లేదా? అన్నది తర్వాత సంగతి. హీరోయిన్ గా మ్యాకప్ వేసుకోవడం మాత్రం తప్పనిసరి. దాదాపు నార్త్ సహా సౌత్ లో తమిళ నాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఎక్కువగా కనిపిస్తుంటారు. ఆ ప్రాంతాల నుంచి హీరోయిన్లగా దిగుమతి అయ్యేవారు..ప్రత్యేకించి నార్త్ నుంచి వచ్చే వారు కాస్త ఆర్భాటంగానే కనిపిస్తారు. కానీ తెలుగు హీరోయిన్ శ్రీలీల మాత్రం అలాంటి వారికి భిన్నం అంటుంది.

**నలుగురిలో కలిసే నటి:**

చిన్నప్పటి నుంచి తాను ఎలాంటి కష్టాలు.. సమస్యలు..ఇబ్బందులు లేకుండా పెరిగినా? గోల్డ్ స్పూన్ లా ఉండటం మాత్రం తనకు ఎంత మాత్రం నచ్చదంది. చాలా సింపుల్ గా లైఫ్ లీడ్ చేయడం ఇష్టమంది. హంగామా, ఆర్భాటం చేయడం...ఇంగ్లీష్ లో పుట్టి పెరిగిన అమ్మాయిలా రకరకాల స్లాంగ్స్ లో మాట్లాడటం ఇలాంటివి చేయడం తనకు నచ్చవంది. ఇంట్లో సాధారణ తెలుగు అమ్మాయిలా ఉంటానంది. తల్లిదండ్రులతో నడుచుకునే విధానం గానీ...ఇతర కుటుంబ సభ్యులతో మెలిగే విధానం అంతా చాలా సింపుల్ గా ఉంటుందని తెలిపింది.

**శ్రీలీల డౌన్ టూ ఎర్త్:**

చుట్టు పక్కల వారితోనూ..తెలిసిన వారిన ఆప్యాయంగా పలకరిచండం వంటివి చిన్న నాటి నుంచి తనకున్న అలవాటు గా పేర్కొంది. తానేదో సినిమా నటిని అని మూతి బిగించుకుని మూల కూర్చోవడం...బిల్డప్ లు కొట్టడం తనకు అస్సలు అలవాటు లేదంది. తానెంత సరదాగా ఉంటాను అన్నది సోషల్ మీడియాలో తన పోస్ట్ చేసిన వీడియోలు చూస్తే అర్థమవుతుందని తెలిపింది. శ్రీలీల చెప్పిందంతా అక్షర సత్యం. ఈ తెలుగు నటి ఎంతో డౌటన్ ఎర్త్ ఉంటుంది.



# చీరకట్టులో గిలిగింతలు పెడుతున్న సిమ్రాన్ చౌదరి!

కాస్త సమయం దొరికితే చాలు సోషల్ మీడియాలో అలా వాలిపోతూ తమ అందమైన ఫోటోలతో అభిమానులకు మంచి అందాల విందు వడ్డిస్తున్నారు గ్లామర్ బ్యూటీస్. ఒక్కొక్కసారి చీరకట్టులో చాలా సాంప్రదాయంగా కనిపించే వీరు.. మరొకసారి చిట్టిపొట్టి దుస్తులు వేస్తూ గ్లామర్ తో ఆకట్టుకుంటున్నారు. అంతేకాదు కొంతమంది సినిమాలలో అవకాశాల కోసం ఇలా పాపులారిటీ దక్కించుకోవడానికి నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న విషయం తెలిసిందే. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. సోషల్ మీడియాలో ఎవరికైతే ఎక్కువ ఫాలోవర్స్ ఉంటారో వారికే దర్శక నిర్మాతలు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు అని ఇటీవల టాలీవుడ్ స్టార్ హీరో, యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ కూతురు శివాత్మిక కూడా సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అందుకే ఇప్పుడు చాలామంది సెలబ్రిటీలు ఇలా సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారా అనే అభిప్రాయాలు కూడా నెటిజన్స్ నుంచి వ్యక్తం అవుతున్నాయి. అలా ఎప్పుడూ తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే సిమ్రాన్ చౌదరి కూడా మరొకసారి ఆడియన్స్ ను అలరించడానికి వచ్చేసింది. తాజాగా చీరకట్టులో కనిపించి అబ్బురపరిచింది. వైట్ కలర్ బ్లౌజ్.. ఆపోజిట్ బ్లూ కలర్ సారీ ధరించిన ఈమె వర్షాకాలపు అందాలను ఆస్వాదిస్తూ ఫోటోలను షేర్ చేసింది. ప్రకృతి మధ్య లేడిలా ఫోటోలకు ఫోజులిచ్చింది. నడుము వయ్యారాలను హైలెట్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.



తెలంగాణ, హైదరాబాదులో పుట్టి పెరిగిన సిమ్రాన్ చౌదరి డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేసింది. హైదరాబాదులోనే సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్ నుండి డిగ్రీ పట్టా అందుకున్న ఈమె.. మొదట్గా తన కెరీర్ ను ప్రారంభించింది. అయితే 2014లోనే తెలుగు చిత్రం 'హమ్ తుమ్' అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. ఆ తర్వాత తొలిసారి 2017లో ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ టైటిల్ ను సొంతం చేసుకుంది. అలాగే మిస్ టాలెంటెడ్ టాలీవుడ్, మిస్ హైదరాబాద్ టైటిల్స్ ని కూడా సొంతం చేసుకుంది. 2018లో వచ్చిన 'ఈ నగరానికి ఏమైంది' అనే సినిమాతో వెలుగులోకి వచ్చిన ఈమె.. 2020లో బాంబాత్ అనే సినిమాలో మాయా పాత్ర పోషించింది. అలా తనిఖీ, పాగల్, ఆ ఒక్కటి అడక్కు అంటూ పలు చిత్రాలు చేసింది సిమ్రాన్ చౌదరి. చివరిగా అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించిన 'లవ్ మీ' అనే సినిమాలో హీరోయిన్గా నటించింది ఈ సినిమా గత ఏడాది 25వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# రెడ్ డ్రెస్ లో యువత మనసు దోచుకుంటున్న కాత్యాయిని!





' లిటిల్ హార్ట్స్: నో టచింగ్.. ఓన్లీ హార్ట్ టచింగ్' అనే ట్యాగ్ లైన్ తో 2025 సెప్టెంబర్ 5న థియేటర్లలో చిన్న సినిమాగా విడుదల అయింది. రొమాంటిక్ కామెడీ సినిమాగా వచ్చిన ఈ చిత్రానికి ఈటీవీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఆదిత్య హాసన్ నిర్మించారు. సాయి మార్తాండ్ దర్శకత్వంలో మౌళి తనూజ్, శివాని నాగారం, రాజీవ్ కనకాల, అనిత చౌదరి, ఎస్ ఎస్ కాంచీ తదితరులు కీలకపాత్రలు పోషించారు. చిన్న సినిమాగా వచ్చి ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. అక్టోబర్ 1 నుండి ఈటీవీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఈ సినిమాలో కాత్యాయిని పాత్ర పోషించి, తన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది శివాని నాగారం. అదృష్టం తలుపు తడితే ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీ అయిపోవచ్చు అనడానికి ఈమె కూడా ఒక చక్కటి ఉదాహరణ అని చెప్పవచ్చు.



2024లో అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ అనే సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఈమె మొదటి సినిమాతోనే గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఊహించిన పాపులారిటీ రాలేదనే చెప్పాలి. ఇక ఇప్పుడు లిటిల్ హార్ట్స్ సినిమాతో కాత్యాయిని పాత్ర పోషించి భారీ క్రేజ్ దక్కించుకుంది అని చెప్పవచ్చు. ఇందులో తన అద్భుతమైన నటనతో అందరి హృదయాలను దోచుకుంది. అంతేకాదు కుర్రకారు క్రష్ గా కూడా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం హే భగవాన్ అనే సినిమాలో అవకాశం అందుకుంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా మరొకవైపు సోషల్ మీడియాలో తన క్రేజ్ పెంపొందించుకోవడానికి పలు రకాల ఫోటోలు షేర్ చేస్తోంది. అందులో భాగంగానే రెడ్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె అందులో ఘాటు మిర్చిలా అందాలతో ఆకట్టుకుంది. తాజాగా ఈ రెడ్ కలర్ ఫ్రాక్ శివాని నాగారం మేని ఛాయను మరింత పెంచేసింది అని చెప్పవచ్చు. ఈమెను ఇలా చూసేసరికి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తమ అభిమాన బ్యూటీ రోజుకు మరింత అందంగా మారిపోతుంది అంటూ కామెంట్ చేస్తున్నారు. శివాని నాగారం లిటిల్ హార్ట్స్ సినిమాలోని పాత్ర తనకు మంచి పేరు అందించింది అని తన ఇన్స్టాగ్రామ్ ప్రొఫైల్ ని కూడా కాత్యాయినిగా పెట్టుకుంటానంటూ



తెలిపింది ..అంతే కాదు ఇకపై స్క్రీన్ నేమ్ కూడా ఇదే అంటూ చెప్పిన ఈమె.. మరి వచ్చే సినిమాకు ఇదే పేరును కొనసాగిస్తుందా లేక శివాని పేరుగా కంటిన్యూ అవుతుందా అన్నది తెలియాల్సి ఉంది. శివాని నాగారం 1998 ఆగస్టు 25వ తేదీన హైదరాబాద్లో జన్మించింది. ఈమె నటి మాత్రమే కాదు గాయని కూడా.. 2024 లో వచ్చిన ఆరంభం అనే సినిమాలో పాట పాడి మంచి పేరు దక్కించుకుంది . ఏది ఏమైనా చేసింది తక్కువ సినిమాలే అయినా ఈ తెలుగమ్మాయికి అవకాశాలు వరుసగా రావాలి అని అభిమానులు కోరుకుంటున్నారు.

# షార్ట్ ఫ్రాక్ లో కృతి అందాలు..



ఆధునిక ప్రపంచంలో సోషల్ మీడియా వాడకం ఎక్కువగా పెరిగిపోయింది.. అందుకే ఎవరికైనా పాపులారిటీ లభించాలి అంటే ఈ సోషల్ మీడియాను ఎక్కువగా సాధనంగా ఉపయోగించుకుంటున్నారు. అటు హీరోయిన్స్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్లామర్ వలకబోస్తూ రోజుకొక ఫోటో షేర్ చేస్తూ అభిమానులలో.. ఫాలోవర్స్ లో ఎక్కడలేని పాపులారిటీ దక్కించుకుంటున్నారు. ముఖ్యంగా ఇంట్లో జరిగే విషయం మొదలుకొని తమ వ్యక్తిగత జీవితంలో జరిగే విషయాల వరకు అలాగే సినిమా షూటింగ్లకు సంబంధించిన ఇలా ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకుంటున్నారు.ఒకప్పుడు హీరోయిన్స్ ని కలవాలి అంటే ఎంతో కష్టం అయ్యేది. కానీ ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిన తర్వాత వారితో నేరుగా మెసేజ్లు చేస్తున్నారు. మాట్లాడుతున్నారు కూడా.. అలా సోషల్ మీడియా అందరికీ అందుబాటులోకి వచ్చేసింది.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ని పెంచుకొని సినిమాలలో అవకాశాలు కూడా అందుకుంటున్నారు. ఇదిలా ఉండగా ప్రముఖ హీరోయిన్స్ ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో బిజీబిజీగా గడిపేసి ఇప్పుడు అవకాశాల కోసం మళ్లీ సోషల్ మీడియాను వాడుకుంటున్నారు. అలాంటి వారిలో కృతి శెట్టి కూడా ఒకరు అని చెప్పవచ్చు. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సనా దర్శకత్వంలో మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా వచ్చిన ఉప్పెన సినిమాతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయమైంది కృతి శెట్టి. మొదటి సినిమాతోనే 100 కోట్లకు క్లబ్లో చేరిపోయిన ఈ ముద్దగుమ్మ.. ఈ సినిమా తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు అంటూ వరుసగా హ్యాట్రిక్ విజయాలను తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమా తరువాత వరుసగా ఆఫర్లు తలుపు తట్టాయి. కానీ ఏ చిత్రం కూడా ఈమెకు విజయాన్ని అందించలేదు. అలా ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్ , మాచర్ల నియోజకవర్గం, కస్టడీ , మనమే అంటూ పలు చిత్రాలు చేసింది. కానీ ఏవి కూడా ఆకట్టుకోలేదు. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న ఈ ముద్దుగుమ్మ ఎక్కువగా



గ్లామర్ షో చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా మినీ ఫ్రాక్ ధరించిన ఈమె అందులో తన అందాలను చూపిస్తూ అబ్బురపరిచింది. థిక్ గ్రీన్ కలర్ ప్రింటెడ్ మినీ ఫ్రాక్ ధరించిన ఈమె తన అందాలతో మేని ఛాయ తో అందరిని ఫిదా చేసేసింది. మొత్తానికి అయితే కృతి శెట్టి తన అందాలతో మరొకసారి అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసిందని చెప్పవచ్చు.



ఇక అమ్మడి అందానికి అభిమానులే కాదు నెటిజన్స్ కూడా ఫిదా అవుతూ పలు రకాల కామెంట్లు చేస్తున్నారు. కృతి శెట్టి ప్రస్తుతం ప్రదీప్ రంగనాథనాన్ తో కలిసి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ఈ ఏడాది విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. అలాగే వా వాతియార్, పెద్ది, జెనీ, ఖలీఫా వంటి చిత్రాలలో కూడా నటిస్తోంది ఇందులో పెద్ది, ఖలీఫా వచ్చే ఏడాది విడుదల కాబోతున్నాయి. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ పైనే ఉన్నాయి. మరి ఈ సినిమా అయినా ఈమెకు సక్సెస్ అందిస్తుందేమో చూడాలి. ఈ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించారు.

# కిల్లింగ్ లుక్స్ తో పాయల్ హొయలు!



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. పంజాబీ ముద్దుగుమ్మ అయిన ఈమె డిసెంబర్ 5 1992న ఢిల్లీలో జన్మించింది.ఎక్కువగా తెలుగు పంజాబీ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న పాయల్ రాజ్ పుత్ తొలిసారి టీవీ రంగంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అలా 2010లో సప్నోన్ సే భరే నైనా అనే సీరియల్ ద్వారా తన నటన జీవితాన్ని ప్రారంభించిన ఈమె.. ఆ తర్వాత ఆఖిర్ బహు భీ తో భేటీ హై, మహా కుంభ్: ఏక్ రహస్య, ఏక్ కహానీ వంటి షోలలో కూడా కనిపించి సందడి చేసింది. తొలిసారి 2017లో చన్నా మెరేయా పంజాబీ చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈమె.. ఉత్తమ తొలి నటిగా ఫిలింఫేర్ పంజాబీ అవార్డును దక్కించుకుంది. ఆ తర్వాత 2018లో వీరే కి వెడ్డింగ్ తో హిందీ రంగ ప్రవేశం చేసింది. తర్వాత 2018లో ఆర్ఎక్స్ 100 అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ఉత్తమ నటన కనబరిచి ఉత్తమ మహిళ డెబ్యూ విభాగంలో సైమా అవార్డును దక్కించుకుంది. ఈ చిత్రాల తర్వాత తెలుగులో ఎన్టీఆర్ కథానాయకుడు ఆర్డిఎక్స్ లవ్ , సీత, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిధి, తీస్ మార్ ఖాన్, గిన్నా, మాయా పేటిక వంటి చిత్రాలలో నటించిన ఈమె.. 2023లో వచ్చిన మంగళవారం సినిమాతో మరో సంచలనం సృష్టించింది. ఇందులో తొలిసారి డెవిల్ పాత్ర పోషించి అందరినీ ఆకట్టుకుంది. అటు విలన్ గానే కాకుండా ఇటు హారర్ బ్యాక్ డ్రాప్ లో కూడా సినిమాలు చేసి అందరిని అలరించింది. అలా సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ఇటు బుల్లితెరపై పలు సీరియల్స్ లో వెబ్ సిరీస్ లలో నటించి మెప్పించింది. ఇక అంతేకాదు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను కూడా అలరిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా ఇన్స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫోటోలను పంచుకుంది పాయల్ రాజ్ పుత్.. ఇందులో గోల్డెన్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె కిల్లింగ్ లుక్స్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. తాజాగా పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

పాయల్ సినిమాల విషయానికి వస్తే.. వెంకటలక్ష్మి అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా మొత్తం ఆరు భాషల్లో విడుదల కాబోతున్నట్లు సమాచారం.. ప్రముఖ దర్శకుడు ముని దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఈ ఏడాది ఆరంభంలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. కానీ ఇప్పటివరకు సరైన అప్డేట్ లేదనే చెప్పాలి.

